

రేవంత్ వ్యాఖ్యలపై బాబు సమాధానం చెప్పాలి: అంబటి

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




తప్పుడు చరిత్ర రాసే ప్రయత్నంలో కేంద్రం: టీపీసీసీ చీఫ్

సంపుటి : 03 సంచిక : 321 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, సోమవారం 05-01-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## 108 సర్వీసులపై వైసీపీ ప్రచారం... ఆధారాలతో తిప్పికొట్టిన కూటమి ప్రభుత్వం



- 108 అంబులెన్సులపై వైసీపీది తప్పుడు ప్రచారమని ప్రభుత్వం వెల్లడి
- రణస్థలం ఘటనలో 7 నిమిషాల్లోనే అంబులెన్స్ చేరిందన్న మంత్రి సత్యకుమార్
- గత ప్రభుత్వ హయాంలోనే 300 అంబులెన్సులు మూలనపడ్డాయని ఆరోపణ

రాష్ట్రంలో 108 అంబులెన్సుల సేవలకు సంబంధించి ప్రతిపక్ష వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా చేస్తున్న మిగతా 2లో

## ఏపీ విమానయాన రంగంలో

# సరికొత్త మైలురాయి

ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఇది కీలక మైలురాయి అన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

2014-19 ఎన్డీఏ హయాంలోనే విమానాశ్రయానికి ప్రణాళికలు వేశామన్న సీఎం

రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధాని మోదీకి ధన్యవాదాలు

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు.

ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు.

ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు.

భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

### భోగాపురం ఎయిర్ పోర్టుకు 2014-19లోనే పనులు ప్రారంభించాం

### భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్‌లో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం

### వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం



భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి 2014-19 మధ్య ఎన్డీయే ప్రభుత్వ హయాంలోనే ప్రణాళికలు రచించి, పనులు ప్రారంభించామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి మిగతా 2లో

## త్వరలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల



- త్వరలోనే మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.
- ఏపీలో రిజిస్ట్రేషన్ల చట్టానికి సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయన మాట్లాడారు.
- విద్యుత్ ట్రూఅప్ చార్జీలను పూర్తిగా రద్దు చేశామని చెప్పారు. మిగతా 2లో

## పుతిన్ జెలెన్‌స్కీని బంధిస్తే ఏం చేస్తారు?

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనుజులా దేశంపై మెరుపు దాడులు చేసి ఆ దేశ అధ్యక్షుడు మదురోను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెనుజులా దేశంపై మెరుపు దాడులు చేసి ఆ దేశ అధ్యక్షుడు మదురోను అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ అరెస్ట్ పై భారత సంతతికి చెందిన మిగతా 2లో

## 2036 ఒలింపిక్స్‌లో వందకు పైగా మెడల్స్ సాధించడమే లక్ష్యం

భారతదేశం క్రీడారంగంలో అగ్రరాజ్యంగా ఎదిగేందుకు సిద్ధమవుతోందని ఐసీసీ చైర్మన్ జై షా ఆశాభావం వ్యక్తం చేశారు.



భారతదేశం క్రీడారంగంలో అగ్రరాజ్యంగా ఎదిగేందుకు సిద్ధమవుతోందని ఐసీసీ చైర్మన్ జై షా ఆశాభావం వ్యక్తం చేశారు.సూరత్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మిగతా 2లో

## వెనిజులాకు ఉచిత స్టార్‌లింక్ సేవలను ప్రకటించిన ఎలోన్ మస్క్

వెనిజులాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ కీలక ప్రకటన చేశారు.



వెనిజులాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ కీలక ప్రకటన చేశారు. మిగతా 2లో

## తెలంగాణకు పటేల్ వరం.. నెహ్రూ శాపం



- తెలంగాణకు అన్యాయం జరిగింది అంటే మొదటి ముద్దాయి కాంగ్రెస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి.
- బీఆర్ఎస్ పాలనలో సాగు నీళ్ల ముసుగులో నిధులు మహా దోపిడీకి గురయ్యాయి.
- అదే బాటలో రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుంది అంటూ విమర్శలు గుప్పించారు.

తెలంగాణకు అన్యాయం జరిగింది అంటే మొదటి ముద్దాయి కాంగ్రెస్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు మిగతా 2లో

## దేవుడి మీద ఒట్టు... ఇదే

# నా కమిట్ మెంట్

తనకు సొంత ప్రాంత ప్రయోజనాల తర్వాతనే పార్టీ అని పేర్కొన్న రేవంత్ రెడ్డి

కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి సలహాలు ఇస్తారని భావించాను: సభలో రేవంత్ రెడ్డి

కేసీఆర్ నదీ జలాల గురించి మాట్లాడారన్న ముఖ్యమంత్రి

ఆయన చెప్పినందువల్లే నదీ జలాల అంశాన్ని చర్చకు పెట్టామని వెల్లడి

రెండేళ్లుగా కేసీఆర్ సభకు రాకపోవడం విచారకరమని వ్యాఖ్య

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అంశంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా ఘాటుగా సమాధానమిచ్చారు.

తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా తాను ఎప్పటికీ వ్యవహరించనని స్పష్టం చేస్తూ, గత పాలకుల నిర్ణయాలే నేటి వివాదాలకు కారణమని వివరించారు.

నీళ్లు - నిజాలు అనే అంశంపై శాసనసభలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి గోదావరి జలాలు, బనకచర్ల ప్రాజెక్టు, కృష్ణా జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలంటూ 2016లోనే జల్‌శక్తిశాఖ సమావేశంలో అప్పటి సీఎం కేసీఆర్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు.

గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలంటూ 2016లోనే జల్‌శక్తిశాఖ సమావేశంలో అప్పటి సీఎం కేసీఆర్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు.

కసీఆర్ చెప్పిన మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన చేశారని పేర్కొన్నారు.

### కాంగ్రెస్ ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్!

### ఇదే బీఆర్ఎస్ రాసిన మొదటి మరణ శాసనం: రేవంత్

### కేసిఆర్ మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదన చేశారు

### తెలంగాణ ప్రయోజనాలకు భిన్నంగా తాను ఎప్పటికీ వ్యవహరించను

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు అంశంపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాసనసభ వేదికగా ఘాటుగా సమాధాన మిచ్చారు. తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా తాను ఎప్పటికీ వ్యవహరించనని స్పష్టం చేస్తూ, గత పాలకుల నిర్ణయాలే నేటి వివాదాలకు కారణమని వివరించారు. నీళ్లు - నిజాలు అనే అంశంపై శాసనసభలో జరిగిన మిగతా 2లో



## కేసీఆర్ చావు కోరుకునే రాబందు రేవంత్



- నదీ జలాలపై కాంగ్రెస్ దశాబ్దాలుగా ద్రోహం చేస్తూనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.
- అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలకు కౌంటర్ ఇచ్చారు.
- వినాశకాలే విపరీత బుద్ధి అని పెద్దలు చెప్తారని.. రేవంత్ రెడ్డి అధికార మదంతో మిడిసిపడుతూ వాగుతున్నారని దుయ్యబట్టారు.

నదీ జలాలపై కాంగ్రెస్ దశాబ్దాలుగా ద్రోహం చేస్తూనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు పీపీటీ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. అసెంబ్లీ సాక్షిగా కేసీఆర్‌పై మిగతా 2లో

## భోగాపురం కల సాకారం..

# ల్యాండైన తొలి విమానం

### ఎయిర్ పోర్టంటే కేవలం నిర్మాణం కాదు : కేంద్రమంత్రి

విజయవంతంగా పూర్తయిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్

విమానంలో ప్రయాణించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు


96 శాతానికి పైగా పూర్తయిన ఎయిర్‌పోర్టు నిర్మాణ పనులు

జూన్ 26న విమానాశ్రయాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు




విజయనగరం జిల్లాలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం విజయవంతంగా ల్యాండ్ అయ్యింది. మిగతా 2లో

## ఏవీఎం లేనిదే తమిళ సినీ చరిత్ర లేదు



తమిళ సినీ రంగ పితామహుడు, ఏవీఎం స్టూడియోస్ వ్యవస్థాపకుడు ఏవీఎం మెయ్యప్పన్ చెట్టియార్ (అప్పాచి) , తన కుటుంబానికి మధ్య ఉన్న దశాబ్దాల నాటి అనుబంధాన్ని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ గుర్తు చేసుకున్నారు.

తమిళ చిత్ర పరిశ్రమ చరిత్ర గురించి మాట్లాడాల్సి వస్తే ఏవీఎం సంస్థ ప్రస్తావన లేకుండా అది సంపూర్ణం కాదని ఆయన కొనియాడారు.

తమిళ సినీ రంగ పితామహుడు, ఏవీఎం స్టూడియోస్ వ్యవస్థాపకుడు ఏవీఎం మెయ్యప్పన్ చెట్టియార్ మిగతా 2లో

## 'నిద్రలేచింది మొదలు ప్రవచనకర్తలా ఆదినారాయణరెడ్డి నీతులు చెబుతుంటారు

### నీతులు చెప్పే ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డీ.. ఇప్పుడేమంటావ్!

ఆదినారాయణరెడ్డి కుమారుడు డ్రగ్స్ కేసులో పట్టుబడటం సిగ్గుచేటుకూటమి ప్రభుత్వ వైఫల్యమే డ్రగ్స్ విజృంభణకు కారణం

ఎమ్మెల్యే అరాచకాలు అన్నీఇన్నీ కావుమాజీ మంత్రి విడదల రజిని ఫైర్



వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు బీజేపీ ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి కుమారుడే డ్రగ్స్ కేసులో పట్టుబడటం సిగ్గు చేటని, గంజాయి, డ్రగ్స్‌ను పెంచి పోషిస్తున్నది కూటమి నేతలేనన్న విషయం ఈ ఘటనతో తేటతెల్లమైందని మిగతా 2లో

అఖండ భూమి

సోమవారం 05-01-2026

## పుతిన్ జెలెన్‌స్కీని బంధిస్తే ఏం చేస్తారు?

యూఏన్ ఎంపీ రో ఖన్నా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అమెరికా నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ప్రమాదకర ధోరణులకు దారి తీస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఒక దేశాధ్యక్షుడిని బంధించడాన్ని సమర్థించుకుంటే రేపు రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీని అరెస్ట్ చేసినా, చైనా తైవాన్ పై దాడి చేసినా మనం ఏ ముఖం పెట్టుకుని ప్రశ్నిస్తామని అడిగారు. ట్రంప్ తన మాగా మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ మద్దతుదారులను వంచించారని రో ఖన్నా ఫైర్ అయ్యారు. విదేశీ యుద్ధాలకు స్వస్తి పలికి దేశీయ సమస్యలపై దృష్టి పెడతానని చెప్పిన ట్రంప్ వెనుజులాతో అనవసరమైన యుద్ధాన్ని మొదలుపెట్టారని పేర్కొన్నారు. ఇరాన్, లిబియా, ఆఫ్ఘనిస్తాన్ లాంటి దేశాల్లో అమెరికా చేసిన పాత తప్పులనే ఇప్పుడు వెనుజులలో పునరావృతం చేస్తున్నారని మండిపడ్డారు.

## 2036 ఒలింపిక్స్‌లో వందకు పైగా మెడల్స్ సాధించడమే లక్ష్యం

ప్రధాని నరేంద్ర మోదీ చొరవతో 2030 కామన్వెల్త్ గేమ్స్ నిర్వహణ హక్కులను భారత్ (అహ్మదాబాద్) దక్కించుకుంది, అయితే మన లక్ష్యం అంతటితో ఆగకూడదని అన్నారు. 2036 ఒలింపిక్ క్రీడలను కూడా భారతదేశానికి తీసుకురావడమే తదుపరి లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. 2024 ఒలింపిక్స్‌లో సాధించిన 8 మెడల్స్ సంఖ్యను, 2036 నాటికి కనీసం 100 మెడల్స్ సాధించే స్థాయికి మన అథ్లెట్లు ఎదగాలని పిలుపునిచ్చారు. ఇందులో కనీసం 10 మెడల్స్ గుజరాత్ క్రీడాకారులే సాధిస్తారన్న నమ్మకం తనకు ఉందని ఆయన పేర్కొన్నారు.క్రికెట్ విజయాల గురించి ప్రస్తావిస్తూ.. 2023 వన్డే వరల్డ్ కప్‌లో మనం హృదయాలను గెలుచుకున్నా ట్రోఫీని గెలవలేకపోయామని, కానీ 2024లో హృదయాలతో పాటు టీ20 వరల్డ్ కప్ కూడా గెలుచుకున్నామని తాను గతంలోనే చెప్పానని, అది నిజమైందని గుర్తుచేశారు. అలాగే భారత్ ఛాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుందని ఆయన సగర్వంగా ప్రకటించారు. క్రీడల పట్ల ప్రధాని మోదీ చూపిస్తున్న శ్రద్ధ వల్ల దేశంలో క్రీడా మౌలిక సదుపాయాలు మెరుగుపడ్డాయని, ఇది భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలకు బాటలు వేస్తుందని జే షా ధీమా వ్యక్తం చేశారు.

## వెనిజులాకు ఉచిత స్టార్‌లింక్ సేవలను ప్రకటించిన ఎలోన్ మస్క్

దేశంలో సంక్షోభం నేపథ్యంలో వెనెజులాలకు పాటు స్టార్ లింక్ ద్వారా ఉచిత బ్రాడ్ బాండ్ సేవలు అందిస్తున్నట్లు ప్రకటించారు.ఈ విషయాన్ని మస్క్ ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. వెనిజులా ప్రజలకు మద్దతుగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. శాటిలైట్ సమూహం ద్వారా పనిచేసే స్టార్ లింక్ నెట్ వర్క్ రాజకీయ, భద్రతా అనిశ్చిత కాలంలో ఇంటర్నెట్ సేవలు అందించడానికి సహాయపడుతుందని భావిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 3 వరకు ప్రజలకు ఉచిత ఇంటర్నెట్ సేవలు అందుతాయని స్పష్టం చేశారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనిజులా పై జరిపిన సైనిక చర్యను సైతం మస్క్ స్వాగతించారు. నికోలస్ మదురో అధికారంలో లేని సమయంలో వెనిజులా అభివృద్ధి వైపు పయనించగలదని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉంటే మస్క్ మదురోకు వ్యతిరేకంగా మాట్లాడడం ఇది మొదటిసారి కాదు.. గతంలోనూ ఆయన మదురో ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

## తెలంగాణకు పటేల్ వరం.. నెహ్రూ శాపం

బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి. బీఆర్ఎస్ పాలనలో సాగు నీళ్ల ముసుగులో నిధులు మహా దోపిడీకి గురయ్యాయి. అదే బాటలో రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందంటూ విమర్శలు గుప్పించారు. సభను భజన మండలిగా మార్చారు అంటూ మండిపడ్డారు.కృష్ణా జలాలపై మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడంతో సభ నుంచి బీజేపీ ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. అనంతరం, బీజేఎల్పీ మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..'తెలంగాణకు పటేల్ వరం అయితే.. నెహ్రూ శాపం. పటేల్ రజాకర్ల నుంచి విముక్తి చేస్తే.. నెహ్రూ తెలంగాణను ఆంధ్రాలో కలిపి ద్రోహం చేశారు. జల దోపిడికి నెహ్రూ చేసిన పనితోనే శ్రీకారం పడింది. బీఆర్ఎస్ పాలనలో సాగు నీళ్ల ముసుగులో నిధులు మహా దోపిడీకి గురయ్యాయి. అదే బాటలో రేవంత్ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోంది.

## కేసీఆర్ చావు కోరుకునే రాబందు రేవంత్

సీఎం రేవంత్ రెడ్డి విమర్శలకు కౌంటర్ ఇచ్చారు. వినాశకాలే విపరీత బుద్ధి అని పెద్దలు చెప్తారని.. రేవంత్ రెడ్డి అధికార మదంతో మిడిసిపడుతూ వాగుతున్నారని దుయ్యబట్టారు. ప్రాణాలు పణంగా పెట్టి కేసీఆర్ తెలంగాణను సాధించారని అలాంటి కేసీఆర్ చావును పదే పదే కోరుకునే రాబందు రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమైక్యవాదుల సంచులు మోసిన అల్పుడి చేతిలో నేడు తెలంగాణ ఉన్నందుకు మేం బాధపడుతున్నామన్నారు. రేవంత్ రెడ్డి ఒక భాషలోనే తిట్లొచ్చేమో, మాకు మూడు నాలుగు భాషల్లో తిట్లొచ్చన్నారు.కరువు నేలల్లో సిరులు పండించి, మరణ మృదంగాలు మోగిన చోట జీవకళ తెచ్చిన మానవీయ పరిపాలకుడు కేసీఆర్ అని ఇవాళ అట్లాంటి కేసీఆర్ గురించి ःవినాశకాలే విపరీత బుద్ధిः అన్నట్టుగా రెచ్చిపోయి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారని విమర్శించారు.

## 108 సర్వీసులపై వైసీపీ ప్రచారం... ఆధారాలతో తిప్పికొట్టిన కూటమి ప్రభుత్వం

ప్రచారాన్ని కూటమి ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం ఘటనను ఉదాహరణగా చూపిస్తూ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ఆధారాలతో సహా వాస్తవాలను ప్రజల ముందు ఉంచింది.ఈ ఆరోపణలపై వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. రణస్థలం ఘటనలో ఉదయం 08:05 గంటలకు కాల్ వస్తే.. 08:07 నిమిషాలకు అంబులెన్సుకు విషయం తెలియచేశారని... వెంటనే బయలుదేరిన అంబులెన్స్ ఘటనా స్థలానికి 08:14 చేరుకుందని స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో 23 నిమిషాల్లోపు చేరుకోవాల్సి ఉండగా, అంతకంటే చాలా వేగంగా అంబులెన్స్ స్పందించిందని వివరించారు. వాస్తవాలు ఇలా ఉంటే, అంబులెన్స్ ఆలస్యమైందని వైసీపీ, ఆ పార్టీ అనుబంధ మీడియా అభూత కల్పనలతో దుష్ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు.గత వైసీపీ ప్రభుత్వం హయాంలోనే 108 వ్యవస్థ నిర్వీర్యం అయిందని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. జగన్ ప్రభుత్వ నిర్వాకం వల్లే సుమారు 300 అంబులెన్సులు రోడ్లపైన, ఆసుపత్రుల్లో శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. తమకు చెందిన అరబిందో కంపెనీకి ఏడేళ్ల పాటు 104, 108 టెండర్లను కట్టబెట్టి, అసలైన తయారీ సంస్థతో నిర్వహణ ఒప్పందాన్ని రద్దు చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.మరోవైపు, కూటమి ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో వాస్తవాలను ప్రజల ముందుంచారు.

## త్వరలో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల

త్వరలోనే మూడో విడత అన్నదాత సుఖీభవ నిధులు జమ చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.ఏపీలో రిజిస్ట్రేషన్ల చట్టానికి సవరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ ట్రూఅప్ చార్జీలను పూర్తిగా రద్దు చేశామని చెప్పారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రూ.32,166 కోట్ల ట్రూప్అప్ చార్జీలను వసూలు చేసిందన్నారు. ఇక నుంచి ట్రూఅప్ చార్జీల భారం ప్రజలపై వేయకుండా తమ ప్రభుత్వమే భరిస్తుందని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఏడాదికి రూ.4497 కోట్ల ట్రూఅప్ చార్జీలను ప్రభుత్వమే భరిస్తుందన్నారు.

## రేవంత్ వ్యాఖ్యలపై బాబు సమాధానం చెప్పాలి: అంబటి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి అంబటి రాంబాబు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఇద్దరూ తోడు దొంగలే అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌ను చంద్రబాబే కాంగ్రెస్ పార్టీలోకి పంపారని చెప్పుకొచ్చారు.మాజీ మంత్రి అంబటి రాంబాబు తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్‌పై చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి కుట్రపన్నారు. సీమ ఎత్తిపోతల పథకంపై చేసిన వ్యాఖ్యలను ఆంధ్రజ్యోతి, ఈనాడు దాయడానికి ప్రయత్నించాయి. వైఎస్ జగన్.. రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుడితే చంద్రబాబు దాన్ని ఆపేయడం దుర్మార్గం. ఓటుకు నోటు కేసులో చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా ఇరుక్కున్నారో అందరికీ తెలుసు.గతంలో చంద్రబాబు హయాంలోనే కర్ణాటక ఆల్మట్టి డ్యాం ఎత్తు పెంచింది. చంద్రబాబు స్వార్థ రాజకీయాలు బయటపడ్డాయి. చంద్రబాబే.. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్‌లోకి పంపారు. వాళ్ళిద్దరూ ఎప్పుడూ మాట్లాడుకుంటూనే ఉంటారు. చంద్రబాబు తీరు వల్ల రాయలసీమకు, కృష్ణా జలాల వ్యవహారంలో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. రేవంత్ రెడ్డి అడిగితే తిరుమలను కూడా చంద్రబాబు ఇచ్చేస్తారేమో అంటూ ఘాటు విమర్శలు చేశారు.

## తప్పుడు చరిత్ర రాసే ప్రయత్నంలో కేంద్రం: టీపీసీసీ చీఫ్

: కేంద్ర ప్రభుత్వం తప్పుడు చరిత్రను రాసే ప్రయత్నం చేస్తోందన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఉపాధి హామీ చట్టంలో మార్పులు తేవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం హేయమైన చర్య అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'మహాత్మాగాంధీ మన దేశంలోనే కాదు.. ప్రపంచం గర్వించదగిన త్యాగశీలి. ఉపాధి హామీ చట్టంలో మార్పులు తేవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. కేంద్రం.. దేశం కోసం ప్రాణాలు అర్పించిన గాంధీ, దేశ స్వాతంత్రం కోసం 12 ఏళ్ళు జైలు జీవితం గడిపిన నెహ్రూలను మరిపించే ప్రయత్నం చేస్తుంది. దేశంలో వలసల నివారణ కోసం సోనియా గాంధీ తీసుకువచ్చిన గొప్ప చట్టం ఇది. పేదలకు ఉపాధి హక్కును కల్పించి జీవనోపాధిని కల్పించింది. 20 ఏళ్లుగా కోట్ల మంది ఆకలి తీర్చిన చట్టం ఇది.

# దేవుడి మీద ఒట్టు... ఇదే నా కమిట్ మెంట్

స్వల్పకాలిక చర్చలో సీఎం రేవంత్ రెడ్డి గోదావరి జలాలు, బనకచర్ల ప్రాజెక్టు, కృష్ణా జలాల పంపకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.గోదావరిలో మిగులు జలాలు ఉన్నాయని, వాటిని వినియోగించుకోవాలంటూ 2016లోనే జల్‌శక్తిశాఖ సమావేశంలో అప్పటి సీఎం కేసీఆర్ మాట్లాడిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ చెప్పిన మాటలతోనే చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన చేశారని పేర్కొన్నారు. కేంద్ర జల్‌శక్తిశాఖ నిర్వహించిన సమావేశాలకు కేసీఆర్ రెండు సార్లు హాజరయ్యారని గుర్తుచేశారు. కృష్ణా జలాల పంపకాల్లో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలకు కేసీఆర్ అంగీకరించి, ట్రైబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకూ అదే కొనసాగిస్తామని సంతకం చేశారన్నారు. 2020లో వాటా పెంచుకునే అవకాశం వచ్చినా అప్పటి ప్రభుత్వం ఉపయోగించుకోలేదని విమర్శించారు.నాకు నా ప్రాంతమే ముఖ్యం. ఆ తర్వాతనే పార్టీ. అందుకే అప్పట్లో బయటకు వచ్చా. సీఎం కుర్చీలో కూర్చొని తెలంగాణకు అన్యాయం జరిగేలా నేను ఎప్పుడూ ప్రవర్తించను” అని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపించిన చరిత్ర తమదేనని తెలిపారు. ఆ పనులు నిలిపివేస్తేనే చర్చలకు వస్తామని స్పష్టమైన షరతు పెట్టామని చెప్పారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిజంగా ఆగిందో లేదో నిజనిర్ధారణ కమిటీ ద్వారా విచారణ చేయించుకోవచ్చని సవాల్ విసిరారు.“చచ్చినా.. బతికినా.. తెలంగాణ కోసమే. ఇదే నా కమిట్‌మెంట్. దేవుడి మీద ప్రమాణం చేసి చెబుతున్నా.. తెలంగాణకు అన్యాయం జరగనివ్వను” అని సభలో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంగా ప్రకటించారు.మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నదీ జలాల గురించి మాట్లాడితే, ఆయన సభకు వచ్చి రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు ఇస్తారని భావించానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నదీ జలాలపై కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చకు పెట్టామని, కానీ ఆయన మాత్రం సభకు రాలేదని అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడారు.కృష్ణా నది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సి ఉందని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు అన్యాయం జరిగిందని తెలిపారు. అందుకే అనుభవం కలిగిన నాయకుడిగా కేసీఆర్ సభకు వచ్చి సలహాలు, సూచనలు చేస్తారని భావించానని అన్నారు. బయట సభల్లో, కార్యాలయాల్లో మాట్లాడే మాటల కంటే అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవడం విచారకరమని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్ నేతలు అవమానించినా కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకపోతే అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే కేసీఆర్ అని గుర్తుచేశారు. కానీ ఆయనకు చట్టసభలంటే చిన్నచూపు అని విమర్శించారు. కృష్ణా నదీ పరీవాహక ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలందరూ సభలో ఉండాలి'అని ఆయన పార్టీ విప్‌లను ఆదేశించినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలో వెంటనే సభలో లేని ఎమ్మెల్యేలందరికీ సీఎల్పీ నుంచి ఫోన్‌లు వెళ్లడంతో అందరూ సభకు వెళ్లారు. ప్రాజెక్టులపై నిలదీస్తామన్న కేసీఆర్ సభకు రాలేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడుతూ.. సభకు వచ్చి కేసీఆర్ తన దగ్గర ఉన్న సమాచారం ఇస్తారనుకున్నామని.. సూచనలు ఇస్తే తీసుకుందామను కున్నమన్నారు. కృష్ణా నీటిపై ఒకరోజు, గోదావరి నీటిపై ఒక రోజు చర్చ పెడదామనుకున్నామంటూ చెప్పుకొచ్చారు.“రెండేళ్లుగా ప్రతిపక్ష నేత సభకు రావడం లేదు. సభకు వచ్చి మీ అనుభవాలు మాతో పంచుకోవాలని నేను పదేపదే కేసీఆర్‌ను కోరుతున్నా.. గతంలో జానారెడ్డి, భట్టి విక్రమార్క పోషించిన పాత్ర పోషించమని కోరా. జానారెడ్డి, భట్టిలను ఆనాడు అవమానించినా భరించి సభకు వచ్చి సలహాలు ఇచ్చారు. బహిరంగ సభల్లో మాట్లాడడం కాదు.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దాం. కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని మేము అడగలేదు. బీఆర్ఎస్ ఎల్పీ సమావేశంలో కేసీఆర్ అడిగారు. అందుకే అసెంబ్లీ పెట్టి చర్చింస్తున్నాం” అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.“కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదు. హరీష్ రావుకు మాట్లాడే అవకాశం స్పీకర్ ఇచ్చారు. అయినా మేము సభకు రామని వెళ్లిపోయారు. మీరు సభ పెట్టండి మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు ,తొలు తీస్తామని ఒకరు మాట్లాడారు. సభకు వచ్చి చర్చలో పాల్గొంటే ఎవరి బట్టలు ఊడదీయాలో ప్రజలు తేల్చుకునేవారు.” అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు.“బచావత్? ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం కృష్ణాజలాల్లో 75 శాతం నీటిలభ్యత అంచనాల ప్రకారం మొత్తం 2130 టీఎంసీల నీటిని కేటాయించారు. ఇందులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?కు 811 టీఎంసీలు, మహారాష్ట్రకు 585 టీఎంసీలు, కర్ణాటకకు 811 టీఎంసీలు.. కేటాయించారు. పునర్విభజన చట్టం ప్రకారం నీటి కేటాయింపులు చేసుకోవాల్సి ఉండేది. నికర జలాలు, మిగులు జలాల వేర్వేరుగా నీటి కేటాయింపులు జరిపారు. కృష్ణా నదిపై ఉన్న వివిధ రాష్ట్రాల ఫిర్యాదుల కారణంగా 2004 ఫిబ్రవరి 2వ తేదీన అప్పటి కేంద్ర ప్రభుత్వం బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ?ఏర్పాటుచేసింది. దీని ప్రకారం మహారాష్ట్రకు 666 టీఎంసీలు, కర్ణాటకకు 907 టీఎంసీలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?కు 1005 టీఎంసీల నీటి వాటాలు కేటాయించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణ, ఏపీ మధ్య నీటి వాటాల పంపిణీ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం ఇదే బ్రిజేష్ కుమార్‌ట్రిబ్యునల్‌కు అప్పగించింది. ఉమ్మడి రాష్ట్రంలో అనుమతులు ఇచ్చిన ప్రాజెక్టులను కొనసాగించుకోవచ్చని పునర్విభజన చట్టంలో ఉంది.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడే అప్పటి ప్రభుత్వం తెలంగాణ ప్రాంతంలో వీలైనన్ని సాగునీటి ప్రాజెక్టులు మంజూరు చేసింది.

# ఏపీ విమానయాన రంగంలో సరికొత్త మైలురాయి

చంద్రబాబు స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టులో వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా జరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది రాష్ట్ర విమానయాన రంగంలో ఒక కొత్త మైలురాయి అని అభివర్ణించారు.ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ ఆయన అభినందనలు తెలిపారు. ఈ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో వచ్చే జూన్ నుంచి వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోదీ అందిస్తున్న సహకారానికి, ఆయన దార్శనికతకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. భోగాపురం విమానాశ్రయంలో విమాన రాకపోకలకు సంబంధించి నిర్వహించిన వాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడంతో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేగవంతం అవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. భోగాపురంలో తొలి విమానం ల్యాండ్ కావడం ఎయిర్‌పోర్ట్‌అబశ్రీశ్రీ చరిత్రలో కీలక మైలురాయి అని సీఎం చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. ఆదివారం భోగాపురం ఎయిర్ పోర్ట్‌లో తొలి విమానం ల్యాండింగ్ కావడంపై సీఎం చంద్రబాబు నాయుడు.. తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. ఏపీ విమానయాన రంగంలో మరో చరిత్రాత్మక ఘట్టం నమోదైందన్నారు. వ్యాలిడేషన్ ఫ్లైట్‌ను విజయవంతంగా పూర్తి చేయడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు.ప్రాంతీయ అనుసంధానం (కనెక్టివిటీ) బలోపేతం అవుతుందని.. ఇది ఉత్తరాంధ్ర అభివృద్ధికి భారీగా ఊతమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుకు మద్దతు అందించిన ప్రధాని మోదీకి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. త్వరలోనే ప్రజల సేవలకు విమానాశ్రయం సిద్ధమవుతోందని చెప్పారు. ఈ ఏడాది జూన్ నుంచి ఈ ఎయిర్ పోర్ట్ ద్వారా వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభం కానున్నాయన్నారు. ఈ ఎయిర్ పోర్ట్‌తో ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యం కంటే ముందే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తికానుందని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విజయనగరం జిల్లా భోగాపురంలో గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మితమవుతోంది. ఆదివారం ఈ ఎయిర్‌పోర్ట్‌లో న్యూఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక విమానం ల్యాండింగ్ అయింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ చైర్మన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు భోగాపురం ఎయిర్ పోర్టుఅబశ్రీశ్రీకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వీరికి జిల్లా ఉన్నతాధికారులతోపాటు విమానయాన సంస్థ అధికారులు ఘన స్వాగతం పలికారు. అత్యాధునిక టెక్నాలజీతో భోగాపురం ఎయిర్‌పోర్ట్‌ను నిర్మిస్తున్నారు. ఇప్పటికే 96 శాతం ఎయిర్ పోర్ట్ పూర్తయిందని జీఎంఆర్ సంస్థ తెలిపింది. జూన్ 26వ తేదీన ఈ ఎయిర్ పోర్ట్‌ను ప్రారంభించనున్నారు.ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల నెరవేరుస్తూ విజయనగరం జిల్లాలోని భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం ఆదివారం చారిత్రాత్మక ఘట్టానికి వేదికైంది.ఢిల్లీ నుంచి బయలుదేరిన ఎయిర్ ఇండియా వ్యాలిడేషన్ విమానం ఉదయం 11 గంటల సమయంలో రన్‌వేపై సురక్షతంగా ల్యాండ్ అయింది. ఈ ప్రత్యేక విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఇతర ఉన్నతాధికారులతో కలిసి విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానం ల్యాండ్ అయిన వెంటనే వాటర్ సెల్యూట్‌తో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ విజయం ఏపీ విమానయాన రంగంలో సరికొత్త మైలురాయి అని ఆయన తన పోస్టులో అభివర్ణించారు. 2014-19 ఎన్డీఏ ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాజెక్టుకు బీజం పడిందన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో నేడు ఇది సాకారమవుతోందని ఆయన పేర్కొన్నారు.సుమారు 2,203 ఎకరాల్లో రూ. 4,592 కోట్ల భారీ వ్యయంతో జిఎంఆర్ సంస్థ ఈ విమానాశ్రయాన్ని అత్యంత అత్యాధునిక సాంకేతికతతో నిర్మిస్తోంది. ఇప్పటికే దాదాపు 95 శాతానికి పైగా పనులు పూర్తికాగా, 3.8 కిలోమీటర్ల పొడవైన రన్‌వేపై భారీ విమానాలు కూడా సులభంగా రాకపోకలు సాగించగలవు. ఈ విమానాశ్రయానికి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పేరును ప్రభుత్వం ఖరారు చేసింది.

## భోగాపురం కల సాకారం.. ల్యాండైన తొలి విమానం

ఉదయం 10.15 గంటల సమయంలో ఢిల్లీ నుంచి వచ్చిన వ్యాలిడేషన్ (టెస్ట్) ఫ్లైట్ ఇక్కడి రన్‌వేపై దిగింది. ఈ విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏటీసీ ఛైర్మన్ తదితరులు ప్రయాణించారు.అత్యాధునిక టెక్నాలజీతో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టు ప్రాజెక్టు పనులు ఇప్పటికే 96 శాతం పూర్తయినట్లు నిర్మాణ సంస్థ జీఎంఆర్ వెల్లడించింది. ఈ నేపథ్యంలో విమానాశ్రయాన్ని జూన్ 26న అధికారికంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు వేగవంతం చేశారు. ఈ టెస్ట్ ఫ్లైట్ విజయవంతం కావడంతో త్వరలోనే ఈ ప్రాంతం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయి.ఎయిర్ పోర్టంటే కేవలం నిర్మాణం కాదని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు.అల్లూరి సీతారామరాజు భోగాపురం విమానాశ్రయానికి టెస్ట్ ఫ్లైట్ లో ఆయన ఆదివారం చేరుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ ఎయిర్ పోర్టు అంటే కేవలం ఒక నిర్మాణాలు ఉన్న ప్రాంతం కాదన్నారు. అది నెలకొన్న ప్రాంతంలో ఆర్థికాభివృద్ధికి ఊతమిచ్చే కేంద్రమని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు ద్వారా విశాఖ ఎకనామిక్ రీజియన్ బలపడుతుందన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోందన్నారు. కేంద్ర బడ్జెట్ లో విశాఖ ఎకనామిక్ జోన్ కు నిధుల కేటాయింపు జరుగుతున్న విషయాన్ని గుర్తు చేశారు. భవిష్యత్తులో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారబోతున్నాయని ప్రకటించారు.భోగాపురం ఎయిర్ పోర్టు ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే వీలుందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. రానున్న నాలుగైదు నెలల్లో ఎయిర్ పోర్టును ప్రారంభించే సంకల్పంతో ముందుకు సాగుతున్నాం అన్నారు. అందుకు సంబంధించిన అన్ని ప్రక్రియలు పూర్తి కావొచ్చాయని వివరించారు. ఈ ప్రాజెక్టుతో వివిధ జిల్లాల ప్రజలు అనుసంధానం అవుతున్నారన్నారు. గత 18 నెలల్లో ఉత్తరాంధ్ర ప్రాంతంలో అద్భుతమైన ప్రగతిని సాధించామని పేర్కొన్నారు.ఉత్తరాంధ్రలో ఏదైనా ప్రాజెక్టు ప్రారంభించడమే తప్ప.. అది పూర్తవుతుందనే నమ్మకం ఉండదనే విమర్శలు వస్తుంటాయన్నారు. అటువంటి విమర్శలకు అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం సమాధానంగా నిలుస్తోందన్నారు. టెస్ట్ ఫ్లైట్ ఇక్కడ ల్యాండ్ అయ్యిందంటే దాని అర్థం ప్రాజెక్ట్ చివరి దశకు చేరుకుందని స్పష్టం చేశారు.భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం దిగింది. ఇవాళ(ఆదివారం) ఉదయం10:15 గంటలకు తొలి బిజినెస్ ఫ్లైట్ ల్యాండింగ్ అయింది. ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో భోగాపురానికి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, తెలుగుదేశం విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు చేరుకున్నారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌లో 300 విమానాలు దిగే సదుపాయం కల్పించింది. తొలి దశ నిర్మాణ పనులకు రూ.4,592 కోట్ల వ్యయం అయింది. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మీడియా సమావేశం నిర్వహించారు.సీఎం చంద్రబాబునాయుడు దూరదృష్టికి ప్రతి రూపం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయమని వ్యాఖ్యానించారు. ఈ రోజు ఉద్వేగ్నభరితమైన క్షణాలను అనుభవించానని తెలిపారు. అల్లూరి సీతారామరాజు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి మీరు చేరుకున్నారనే మాట విమానంలో వినిపించే సరికి ఎంతో పులకించిపోయానని పేర్కొన్నారు. 96 శాతం విమానాశ్రయ పనులు పూర్తి అయ్యాయని తెలియచేయటానికి ఎంతో సంతోషిస్తున్నామని తెలిపారు రామ్మోహన్ నాయుడు.విమానాశ్రయ నిర్మాణం కోసం భూములు అందించిన రైతులకు ధన్యవాదాలు తెలిపారు. అన్ని పనులు పూర్తి అయ్యాయని చెప్పటం కోసమే ఈ రోజు టెస్ట్ ఫ్లైట్ డ్రైవ్ జరిగిందని వెల్లడించారు. జీఎంఆర్, మాన్సాస్ ఏరోస్పేస్ ఎడ్యుసిటీ ప్రాజెక్ట్ ఈ అంతర్జాతీయ విమానాశ్రయంలో గేమ్ ఛేంజర్ కాబోతున్నాయని వివరించారు.

## 'నిద్రలేచింది మొదలు ప్రవచనకర్తలా ఆదినారాయణరెడ్డి నీతులు చెబుతుంటారు

వైఎస్సార్‌సీపీ నాయకురాలు, మాజీ మంత్రి విడదల రజిని అన్నారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. 'నిద్రలేచింది మొదలు ప్రవచనకర్తలా ఆదినారాయణరెడ్డి నీతులు చెబుతుంటారు. కానీ.. ఆయన కుమారుడు సుధీర్‌రెడ్డి ఇంట్లోనే డ్రగ్స్ తీసుకుంటూ తెలంగాణ పోలీసులకు పట్టుబడ్డాడు. ఇప్పుడేమంటావ్ ఆదినారాయణురెడ్డీ. ఇప్పటికైనా వాస్తవాలు ఒప్పుకుంటావా గంజాయి, డ్రగ్స్‌ను పెంచి పోషిస్తున్నది మీ కూటమి నేతలేనని తండ్రీకొడుకులు పరువు తీశారు 'ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి సాగిస్తున్న అరాచకాలు అన్నీఇన్నీ కావు. కడప జిల్లాలో ఎక్కడ రౌడీయిజం జరిగిగా అక్కడ ఆదినారాయణరెడ్డి ఉంటారు. గంజాయి, డ్రగ్స్‌ను అలవాటు చేసి రౌడీలును పెంచిపోషిస్తున్నారు. చివరకు ఎమ్మెల్యే కొడుకు అవే డ్రగ్స్‌కు అలవాటుపడి తెలంగాణ పోలీసులకు దొరికిపోయాడు. తండ్రీ కొడుకులు కలిసి ఇటు రాష్ట్రం పరువుతోపాటు వైఎస్సార్ కడప జిల్లా పరువును బజారుకు ఈడ్చారని కడప జిల్లా ప్రజలు అంటున్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే డ్రగ్స్‌ను అరికడతామని గొప్పగా చెప్పిన పాలకులు చివరకు రాష్ట్రాన్ని డ్రగ్స్ గుప్పిట్లోకి నెట్టేశారు.రాష్ట్రంలో డ్రగ్స్ వినియోగం 260 శాతం పెరిగిందని డీజీపీ చెప్పడం ఈ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. సాక్షాత్తు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి కుమారుడే డ్రగ్స్ కేసులో పట్టుబడటం చూస్తే కూటమి పాలన ఎంత దారుణంగా ఉందో స్పష్టంగా తెలుస్తోంది. గంజాయి నిర్మూలన కోసం నాటి వైఎస్ జగన్ సర్కార్ పెద్ద యుద్ధమే చేసింది. ఇప్పుడు రాష్ట్రం మొత్తం డ్రగ్స్ మత్తులో కూరుకుపోతున్నా ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరం. బాబు పాలనలో హాస్టళ్లు నిర్వీర్యంచంద్రబాబు పాలనలో సంక్షేమ హాస్టళ్లు నిర్వీర్యం అయ్యాయని విడదల రజిని మండిపడ్డారు. చంద్రుబాబు నిర్లక్ష్యంతో 46 మంది ప్రాణాలు కోల్పోయారని, ఈ మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఆహారం, తాగునీరు కలుషితం కావడం, పారిశుద్ధ్యం క్షీణించడం వల్లే విద్యార్థుల వరుస మరణాలు సంభవిస్తున్నాయన్నారు. హాస్టళ్లలో మరణ మృదంగం మోగటానికి కారణం పాలనా వైఫల్యం కాదా.. దీనికి సీఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బహిష్కరించడాన్ని ఆమె తీవ్రంగా తప్పుబట్టారు. ఆదివారం మీడియాతో మాట్లాడిన ఆమె, హరీష్ రావును cగుంటనక్కc అని విమర్శలు గుప్పించారు. కీలకమైన మూసీ ప్రక్షళన, నదీ జలాల అంశంపై సభలో చర్చ జరుగుతుంటే, ప్రతిపక్షం అక్కడ ఉండకుండా పారిపోవడం ప్రజలను వంచించడమేనని ఆమె మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హరీష్ రావును వ్యక్తిగతంగా ఒక్క మాట అన్నంత మాత్రాన సభను బహిష్కరిస్తారా? అని కవిత ప్రశ్నించారు. cగతంలో కేసీఆర్ ని రేవంత్ రెడ్డి ఎన్ని తిట్లు తిట్టలేదు? అప్పుడు ఎందుకు బాయ్‌కాట్ చేయలేదు? ఇప్పుడు హరీష్ రావుకు ఒక పదవి (డిప్యూటీ ఫ్లోర్ లీడర్) రాగానే ఇలా ప్రవర్తిస్తారా?c అని ఆమె నిలదీశారు.ప్రతిపక్షం అంటే కేవలం ఒక పార్టీ కాదని, అది ప్రజల గొంతుకని, ఆ గొంతుకను సభలో వినిపించకుండా బయట నిరసనలు తెలపడం వల్ల ప్రయోజనం లేదని ఆమె అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ భవిష్యత్తుపై ఆందోళన పార్టీలో హరీష్ రావు ఒక ప్రత్యేక బృందాన్ని తయారు చేస్తున్నారని, ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప పార్టీ ప్రయోజనాలు పట్టవని కవిత ఆరోపించారు. cహరీష్ రావుకు డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పదవి ఇచ్చినప్పుడే చెప్పాను.. ఇకపై బీఆర్ఎస్ పార్టీని ఎవరూ కాపాడలేరని. కేసీఆర్ గారు సభకు వచ్చి సమాధానం చెప్పకపోతే పార్టీ మనుగడ కష్టమవుతుందిc అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. హరీష్ రావు నిర్ణయాల వల్ల ప్రాజెక్టులకు నష్టం జరిగిందని, తన తండ్రిని బలిపశువును చేస్తున్నారని ఆమె వ్యాఖ్యానించడం పార్టీలోని అంతర్గత విభేదాలను మరోసారి బయటపెట్టింది.గ్రామస్తుల సమస్యలు పూర్తిగా పరిష్కరించే వరకు పోరాడుతానని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు,మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత గట్టిగా హామీ ఇచ్చారు.జాగృతి సంస్థ నిర్వహిస్తున్న జనం బాట' కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో శనివారం సందర్శించారు. అక్కడి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నేరుగా పరిశీలించారు. గ్రామస్తులతో సుదీర్ఘంగా మాట్లాడిన ఆమెకు వారు తమ ఇబ్బందులను వివరించారు.

# ఏవీఎం లేనిదే తమిళ సినీ చరిత్ర లేదు

(అప్పాచి) , తన కుటుంబానికి మధ్య ఉన్న దశాబ్దాల నాటి అనుబంధాన్ని ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ గుర్తు చేసుకున్నారు. తమిళ చిత్ర పరిశ్రమ చరిత్ర గురించి మాట్లాడాల్సి వస్తే ఏవీఎం సంస్థ ప్రస్తావన లేకుండా అది సంపూర్ణం కాదని ఆయన కొనియాడారు. మెయ్యప్పన్ చెట్టియార్‌ను అందరూ ఎంతో గౌరవంగా ःఅప్పాచిः అని పిలుచుకునేవారని, ఆయన క్రమశిక్షణ, పని పట్ల ఉన్న నిబద్ధత అందరికీ ఆదర్శమని స్టాలిన్ పేర్కొన్నారు.తన తండ్రి, మాజీ ముఖ్యమంత్రి కరుణానిధితో ఏవీఎం సంస్థకు ఉన్న ప్రత్యేక సంబంధాన్ని స్టాలిన్ ఈ సందర్భంగా వివరించారు. ఏవీఎం స్వర్ణోత్సవ వేడుకల సమయంలో కరుణానిధి స్వయంగా పాల్గొని, సుమారు 190 జ్ఞాపికలను అందజేయడానికి చాలా సమయం వేచి ఉన్నారని గుర్తుచేశారు. అలాగే, మెయ్యప్పన్ చెట్టియార్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఫిల్మ్ చాంబర్‌లో ఆయన విగ్రహాన్ని కరుణానిధి ఆవిష్కరించడం ద్వారా వారి మధ్య ఉన్న పరస్పర గౌరవాన్ని చాటుకున్నారని తెలిపారు.తాను చెన్నై మేయర్‌గా ఉన్న రోజుల్లో మెరీనా బీచ్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్నప్పుడు మెయ్యప్పన్ చెట్టియార్ తనను కలిసి నగర అభివృద్ధికి సంబంధించిన సలహాలు ఇచ్చేవారని స్టాలిన్ నెమరువేసుకున్నారు. ఆయన ఎప్పుడూ ఎదుటి వారిపై ఉన్న అపారమైన ప్రేమతో వినయంగా ఉండేవారని, అది భయం వల్ల కాకుండా వారిని ఒక ఆత్మీయ బంధంతో కలిపి ఉంచే గొప్ప లక్షణమని కొనియాడారు. ఏవీఎం వంటి సంస్థలు మరియు మెయ్యప్పన్ చెట్టియార్ వంటి వ్యక్తుల కీర్తి తమిళ సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన ఆకాంక్షించారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో, ప్రభుత్వ విప్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు



**ఆత్మకూరు ఎం జనవరి 4. (అఖండభూమి న్యూస్):** ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ గా విజయం సాధించిన ఎరుకల యతీశ్వర్ గౌడ్, పాలకవర్గం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ రాజకీయ పార్టీలకు చెందిన సుమారు 40 మంది ఆదివారం నాడు సర్పంచ్ యతీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సమక్షంలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు మెడలో కప్పి, పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు ఎం మండలంలోని పల్లెర్ల గ్రామం నుండి రాఘవాపురం గ్రామం మీదుగా దుప్పల్లి స్టేజి వరకు తారు రోడ్డు లేకపోవడం వలన నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వారు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలం సమయంలో రైతులు అనేక ఇబ్బందులు పడడం లాంటి సమస్యలు నిత్యం తలెత్తుతున్నాయని తెలిపారు. గ్రామ ప్రజలతోపాటు సమీప గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంటనే తార్ రోడ్డు నిర్మాణం కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్త, పాత తేడా లేకుండా రానున్న ఎంపిటిసి ఎన్నికలలో మండలంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నుండి చేరిన వారు, తదితరులు పాల్గొన్నారు....

## మహిళ సంఘాలకు పాడి పశువులు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...



**హైదరాబాద్ జనవరి 4. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని పొదుపు మహిళా సంఘాలకు త్వరలో పాడిపశువులను అందజేయనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందిరా డైరీ ప్రాజెక్టు కింద ఒక్కో మహిళకు రెండేసి పాడిపశువులను అందిస్తామని అన్నారు. 70 శాతం శాతం సబ్సిడీ, 30% బ్యాంకు రుణం అందించి ఈ పాడిపశువులను అందించేందుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతున్నామని చెప్పారు. ముందుగా మధిరను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని, త్వరలో ఇతర ప్రాంతాలకు విస్తరించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. మహిళలను స్వసక్తితో అభివృద్ధి చేసేందుకు ఈ పథకాన్ని రూపొందించామని అన్నారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు....

## మండల ఉపసర్పంచ్ల ఫోరం అధ్యక్షలు, ఉపాధ్యక్షలను సన్మానించిన ఉపేందర్ రెడ్డి....



**ఆలేరు జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ఉపసర్పంచల ఫోరం అధ్యక్షులుగా కులను పాక ఉప సర్పంచ్ గొట్టం విజయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొల్లూరు ఉపసర్పంచ్ గాజుల దశరథ యాదవ్ లు ఆదివారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్రెడ్డి కాంగ్రెస్ నాయకులతో కలిసి సర్పంచ్ల ఫోరం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గొట్టం విజయేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గాజుల దశరథ యాదవ్ ను శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండపల్లి మహేష్, కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి దూసరి మురళి గౌడ్, శ్రావణ్, సురేష్, వివిధ గ్రామాల ఉపసర్పంచులు, తదితరులు పాల్గొన్నారు....

## నీటి విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగితే సహించేది లేదు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...




**హైదరాబాద్ జనవరి 4. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి రావలసిన నీటి వాటా హక్కుల జోలికి వస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టె ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజల, రైతుల ప్రయోజనాల కోసం ఎవరితో ఉన్నాయన పోరాడడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రజా ప్రభుత్వ హయాంలో పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనైనా పూర్తి చేసి తీరుతామని శబదం చేశారు. తాడు బొంగరం లేని వాళ్ళు మాట్లాడే మాటలను మేము పట్టించుకోమని వ్యంగ్యాస్త్రాలు సందించారు....

## ప్రమాదకరంగా ఉన్న రోడ్డు, పట్టించుకోని అధికారులు



**భువనగిరి జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామ పరిధిలో రోడ్డు పక్కన ఉన్న కంపెనీ రోడ్డును సగం తవ్వడంతో రోడ్డు ఇరుకుగా మారి ఆ దారిలో ప్రయాణించే గ్రామస్తులు దగ్గరకు వచ్చే వరకు రోడ్డు కనిపించక ప్రమాదాలకు గురవుతున్నారని గ్రామ ప్రజలు అన్నారు. ఈ సమస్య ఏర్పడి చాలా రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. వెంటనే సంబంధిత అధికారులు పట్టించుకోని సగం తొవ్విన రోడ్డును పూర్తి చేసి, ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. అధికారులు స్పందించకుంటే భవిష్యత్తులో జరిగే ప్రమాదాలకు వారే కారణం అవుతారని హెచ్చరించారు....

## లారీ కింద పడి ఇద్దరు వ్యక్తుల మృతి





**వలిగొండ జనవరి 4. ప్రతినిధి కళ్లెం బాలకృష్ణ ( అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలంలోని నర్సాపురం గ్రామంలో ఆదివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు. అతి వేగంగా వచ్చిన లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న వ్యక్తితో పాటు మరొకరు లారీ టైర్ కింద పడి అక్కడికక్కడే మరణించారు. మృతులు మోత్కూర్ మండలంలోని ముషపట్ల గ్రామానికి చెందినవారీగా స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.....

## అక్రమంగా రక్తం సేకరణ చేస్తున్న ముఠాను అదుపులోకి తీసుకున్న పోలీసులు



**మేడ్చల్ జనవరి 4. (అఖండభూమి న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో నోరులేని మేకలు, గొర్రెల శరీరం నుండి రక్తాన్ని అక్రమంగా సేకరిస్తున్న ఓ ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఎటువంటి వైద్య ప్రమాణాలు పాటించకుండా, అడ్డగోలుగా రక్తం తీయడం వలన ఆ మూగజీవాలు ఒకటి రెండు రోజులలోనే ప్రాణాలు కోల్పోతున్నాయని గొర్రెల కాపర్లు పోలీసులకు చెప్పారు. ఈ రక్తం కొన్ని రకాల వ్యాధులను నయం చేస్తుందని గొర్రెల కాపరులకు మాయమాటలు చెప్పి, ప్యాకెట్లలో రక్తం నింపి, ఇతర రాష్ట్రాలకు విక్రయిస్తున్నారు. ఈ వ్యాపారంలో మటన్ షాప్ నిర్వాహకుని తో పాటు ఓ నకిలీ బస్సు వైద్య అధికారి సైతం భాగస్వామి కావడం విశేషం....

## ఉద్యోగ పదవీ విరమణ పొందిన లక్ష్మయ్య దంపతులను సన్మానించిన ఉపేందర్ రెడ్డి....



**ఆలేరు జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు గ్రామానికి చెందిన శివరాత్రి లక్ష్మయ్య రంగారెడ్డి జిల్లా రీజియన్ సిపిఎస్ డిపోలో అకౌంట్ ఆఫీసర్ గా పని చేస్తూ, ఆదివారం నాడు పదవీ విరమణ పొందిన సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి హాజరై లక్ష్మయ్య దంపతులను సన్మానించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగం అనేది ఒక వృత్తి ధర్మం అని, అందులో పదవీ విరమణ మా గభంలోనే వస్తుందని అన్నారు. పదవీ విరమణ అనంతరం రాజకీయ, సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు ఉపసర్పంచ్ గాజుల దశరథ యాదవ్, నాయకులు బాలస్వామి, యాదగిరి, గణేష్, సిద్ధార్థ, నరేష్, ఆంజనేయులు, వెంకటేష్, తెడ్డు బిక్షపతి, కోటగిరి ఉప్పలయ్య, చందు, లక్ష్మయ్య కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం శాలువాతో సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్ దోమకొండ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి తాటిపల్లిశ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆశబోయిన శ్రీనివాస్ ,మాజీ ఎంపిటిసి నల్లపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు అండెంశంకర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టాలెక్కనున్న తొలి వందే భారత్ స్లీపర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** భారతీయ రైల్వే చరిత్రలో మరో కీలక అధ్యాయం మొదలుకానుంది. దేశ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న తొలి వందే భారత్ స్లీపర్ రైలు సేవలు ఈ జనవరిలోనే ప్రారంభం కానున్నాయి. మొదటి సర్వీసును అస్సాంలోని గౌహతి, పశ్చిమ బెంగాల్లోని హౌరా (కోల్కతా) మధ్య నడపనున్నట్లు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. మొత్తం 16 కోచ్లతో రూపొందిన ఈ రైలులో 11 ఏసీ 3-టైర్, 4 ఏసీ 2-టైర్, 1 ఏసీ ఫస్ట్ క్లాస్ కోచ్లు ఉన్నాయి.

## భిక్కనూర్ సుదర్శన్ పరామర్శించిన టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** ఇటీవలే భిక్కనూర్ గ్రామానికి చెందిన బల్లాల రేఖ సుదర్శన్ అల్లుడు నరేష్ యాక్సిడెంట్ లో ఇటీవలే మరణించడం జరిగింది స్థానిక నాయకుల ద్వారా ఆ విషయం తెలుసుకున్న టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి ధైర్యం చెప్పి ప్రగడ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులను పరామర్శించిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, పంపరి శ్రీనివాస్, జూలూరు సుధాకర్, చాట్ల వంశీకృష్ణ, బిక్నూర్ మాజీ ఎంపీటీసీ లక్ష్మ నర్సింలు,12వవార్డ్ మెంబర్ సందీప్, చైతన్య, రవి, దీపక్,ఉన్నారు.

## వెల్మజాలలో లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలు




**గుండాల జనవరి 4. (అఖండభూమి న్యూస్):** ఫ్రెంచ్ విద్యావేత్త, ప్రపంచ అందులకు జ్ఞానకవటాలను ప్రసాదించిన సృష్టికర్త లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలను ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని వెల్మజాల గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో జిల్లా వికలాంగుల హెల్పింగ్ సొసైటీ అధ్యక్షుడు సింగారం రమేష్ ఆధ్వర్యంలో లూయి బ్రెయిలీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోయి, తన నాలుగవ డేటా పూర్తిగా అందునిగా మారారని గుర్తు చేశారు. రసాధారణ ప్రతిభగల సామర్థ్యాలు కలిగిన వ్యక్తిగా ఆయన రాణించి, అప్పటికే అమలులో ఉన్న లైన్ టైప్ పద్ధతిలో చదువుకొని, 17 సంవత్సరాల వయసులోనే అదే పాఠశాలలో ప్రొఫెసర్గా నియమించబడ్డారని అన్నారు. బ్రెయిలీ 12 చుక్కలను, ఆరు చుక్కలుగా తగ్గించి, అవసరమైన రీతిలో వాటిని పేర్చుతూ అక్షరాలను, పదాలను, అంకెలను, సంగీత చిహ్నాలను రూపొందించారని కొనియాడారు. ఈ లిపి ప్రపంచవ్యాప్తంగా నేడు అందులకు ఒక వరంగా మారిందని అన్నారు. ఆయన చేసిన కృషి ఫలితంగానే ఆయన ప్రపంచవ్యాప్తంగా పేరు ప్రతిష్టలు సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కురుమిళ్ళ కవిత శ్రీనివాస్, ఉప సర్పంచ్ కచ్చిగళ్ళ మహేందర్, సామాజిక వేత్త నీరటి పురుషోత్తం, సంఘ బంధం అధ్యక్షురాలు రేణుక, సభ్యులు మంజుల, సువర్ణ, గ్రామ పుర ప్రముఖులు పరుశు రాములు, వెంకటయ్య, రాగయ్య, స్వామి, ప్రమోద్, గ్రామ యువకులు, వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా నంద్యాల ఎంపీ డాక్టర్.బైరెడ్డి. శబరి పుట్టినరోజు వేడుకలు

నిరంతర ప్రజా సేవకురాలు, డైనమిక్ లీడర్

నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి......

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్

తాతిరెడ్డి తులసిరెడ్డి....




**నందికొట్కూరు జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా ప్రజల గొంతుకై, భారత పార్లమెంట్ లో జిల్లా ప్రజల సమస్యలు ప్రస్తావిస్తూ, జిల్లా అభివృద్ధిలో కీలక భాగస్వామికగా మారి, ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా నాయకురాలుగా, డైనమిక్ లీడర్గా నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిలిచారని, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల బొమ్మలసత్రంలోని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్క్ ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి మెగా రక్తదాన శిబిరంను, భారీ కేక్ కట్ చేసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జన్మదిన వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి, టీడీపీ బి సి సెల్ రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, శ్రీశైల దేవస్థానం పాలక మండలి డైరెక్టర్ జిల్లెల్ల శ్రీదేవి, జనసేన నంద్యాల పార్లమెంట్ నాయకులు భవనాసి వాసు, గోస్పాడు మండల టీడీపీ కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వరరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు ద్వారం వీరారెడ్డి, బాలీశ్వరరెడ్డి, యాల్లూరు వెంకటరెడ్డి, మహానంది మండల టీడీపీ నాయకులు నన్నపనేని నాగేశ్వరావు (పెద్ద బాబు), పాణ్యం మండల టీడీపీ నాయకులు గోరుకల్లు ఎరుకలయ్య, శివారెడ్డి,, నంద్యాల నాయకులు కౌన్సిలర్లు తబరేస్, జహూన్ బీ, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు పెరుమాళ్ళ విజయకుమార్, కృష్ణా రావు,మాజీ కౌన్సిలర్లు మంచాల విజయభాస్కర్ రెడ్డి, మధుసాయి, గణపం పుల్లారెడ్డి, అజయ్, మనోజ్ రాయల్ తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సేవలు కొనియాడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు.

## వైసీపీ పాలనలో ఖజానా ఖాళీ ఉ కూటమి ప్రభుత్వంతో ప్రజలకు ఊరట... నందికొట్కూరు ఎమ్మెల్యే. గిత్త.జయసూర్య




**నందికొట్కూరు జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని పి4కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అడ్మినిస్ట్రేషన్ను పూర్తిగా నిర్వీర్యం చేసి రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన ఘనత వైసీపీదేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షమ పథకాలను రెండు కళ్ల మాదిరిగా సమాన ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని అన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలపై భారీగా విద్యుత్ భారం మోపారని, 2019 నుంచి తొమ్మిది సార్లు ట్రూ అప్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై వేసినట్లు తెలిపారు. ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచకుండా చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకార సమయంలో విద్యుత్ చార్జీలు పూర్తిగా తగ్గిస్తామని చెప్పి, ఆ తర్వాత ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. అలాగే నందికొట్కూరు మున్సిపాలిటీతో పాటు జూపాడుబంగ్లా, కొత్తపల్లి మండలాల్లో సబ్ స్టేషన్ల కొరత ఉందని, ఈ సమస్య పరిష్కారానికి కొత్త సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపామని తెలిపారు. దీనిపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించిందని ఎమ్మెల్యే జయసూర్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, రెండో వార్డు కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, జమీల్, లాయర్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు తీసుకున్న ముసిరెడ్డి నాగేశ్వరరావు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో తమ అభిమాన నాయకులు, పితృ సమానులు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు తీసుకున్న కాట్రావులపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా పితృ సమానులు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నూతన సంవత్సర వేడుకలకు దూరంగా ఉండి తిరుమలలో సాధారణ భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించడంలో సఫలీకృతులైన నేపథ్యంలో ఆయన ఆదివారం స్వగ్రామం చేరుకున్న సందర్భంగా వారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు తీసుకున్నామని ఆయన ఆ భగవంతుని ఆశీస్సులతో నిత్యం ఆయురారోగ్యాలతో ఈ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్నామని నాగేశ్వరరావు అన్నారు.

## వైసీపీ పాలనలో ఖజానా ఖాళీ ఉ కూటమి ప్రభుత్వంతో ప్రజలకు ఊరట... నందికొట్కూరు ఎమ్మెల్యే. గిత్త.జయసూర్య




**నందికొట్కూరు జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని పి4కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో అడ్మినిస్ట్రేషన్ను పూర్తిగా నిర్వీర్యం చేసి రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసిన ఘనత వైసీపీదేనని ఆయన తీవ్రంగా విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి, సంక్షమ పథకాలను రెండు కళ్ల మాదిరిగా సమాన ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదని అన్నారు. గడిచిన ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలపై భారీగా విద్యుత్ భారం మోపారని, 2019 నుంచి తొమ్మిది సార్లు ట్రూ అప్ ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై వేసినట్లు తెలిపారు. ప్రజలపై విద్యుత్ చార్జీలు పెంచకుండా చూడాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. జగన్ రెడ్డి తన ప్రమాణ స్వీకార సమయంలో విద్యుత్ చార్జీలు పూర్తిగా తగ్గిస్తామని చెప్పి, ఆ తర్వాత ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.అలాగే నందికొట్కూరు మున్సిపాలిటీతో పాటు జూపాడుబంగ్లా, కొత్తపల్లి మండలాల్లో సబ్ స్టేషన్ల కొరత ఉందని, ఈ సమస్య పరిష్కారానికి కొత్త సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపామని తెలిపారు. దీనిపై ప్రభుత్వం వెంటనే సానుకూలంగా స్పందించిందని ఎమ్మెల్యే జయసూర్య వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, రెండో వార్డు కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, జమీల్, లాయర్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 11న మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ..?

125 మున్సిపాలిటీలకు ఎలక్షన్స్..

రిజర్వేషన్లపై డెడికేషన్ కమిషన్ ఇచ్చే రిపోర్ట్ ఆధారంగా నిర్ణయం..

ఈ నెల 25వ తేదీ నాటికి ఎన్నికలు పూర్తయ్యే ఛాన్స్..

తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న మున్సిపాలిటీలకు ఎన్నికల నిర్వహణ దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది..




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెల 11వ తేదీన ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం మెండుగా కనిపిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 125 మున్సిపాలిటీల్లో పాలక వర్గాల గడువు ముగియడంతో, అక్కడ వీలైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు. షెడ్యూల్ విడుదలైన నాటి నుండి కేవలం రెండు వారాల వ్యవధిలోనే పోలింగ్ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల్లో అత్యంత కీలకమైన రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ ప్రస్తుతం తుది దశలో ఉంది. వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ల పై అధ్యయనం చేస్తున్న డెడికేటెడ్ కమిషన్ ఇచ్చే నివేదిక ఆధారంగా ప్రభుత్వం ముందడుగు వేయనుంది. ఈ కమిషన్ నివేదిక అందిన వెంటనే ఏయే స్థానాలను ఏ వర్గాలకు కేటాయించాలో నిర్ణయిస్తారు. రిజర్వేషన్ల విషయంలో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకుని పారదర్శకంగా రిజర్వేషన్లు కేటాయించడమే ఈ కమిషన్ ప్రధాన ఉద్దేశం. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడితే, ఈ నెల 25వ తేదీ నాటికి మొత్తం ప్రక్రియను ముగించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఒకవేళ 11న నోటిఫికేషన్ వస్తే, నామినేషన్ల స్వీకరణ, ఉపసంహరణ మరియు ప్రచారానికి తక్కువ సమయం కేటాయించి, నెలాఖరు లోపు కొత్త పాలక వర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల స్థానిక సంస్థల్లో పాలన గాడిలో పడటమే కాకుండా, అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా ఉంటుందని భావిస్తున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా సవరణ, పోలింగ్ కేంద్రాల గుర్తింపు వంటి ఏర్పాట్లలో యంత్రాంగం నిమగ్నమై ఉంది.

# డ్వాక్రా బకాయిలపై ప్రభుత్వం ఉక్కు పాదం....




బకాయిలు కట్టకపోతే ఆస్తుల జప్తు....

శ్రీనిధి రుణబకాయులపై ప్రభుత్వం కఠిన నిర్ణయం...

వసుళ్ల కోసం రెవిన్యూ రికవరీ చట్టం అమలుకు ఆదేశాలు....

అప్పు కట్టని వారి ఆస్తులను జప్తు చేసి, వేలం వేసే అధికారం....

సభ్యురాలు కట్టకపోతే గ్రూపులోని అందరి పైన భారం...

**హైదరాబాద్ జనవరి 4. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో డ్వాక్రా సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా స్త్రీ నిధి ద్వారా రుణాలు పొంది, నెలవారి వాయిదాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైంది. పేరుకుపోయిన మొండి బకాయిల వసూలు కోసం ప్రభుత్వం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించాలని కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా రెవిన్యూ రికవరీ చట్టాన్ని అమలు చేస్తూ, జగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ అంశం ప్రాధాన్యత సంచరించుకుంది. రెవిన్యూ రికవరీ చట్టం ఏమిటి?. ప్రభుత్వానికి రావలసిన బకాయిలను వసూలు చేసేందుకు ఈ చట్టాన్ని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగిస్తారు. దీని ప్రకారం రుణం చెల్లించని వారి ఆస్తులు జప్తు చేసే అధికారం ఆ శాఖల అధికారులకు లభిస్తుంది. ఇల్లు, భూముల వంటి స్థిరాస్తులతో పాటు ఇతర విలువైన వస్తువులను సహజనం చేసుకొని. వాటిని బహిరంగంగా వేలం వేసే అధికారం ఆ చట్టం ద్వారా సంక్రమిస్తుంది. ఆ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వం తన బకాయి కింద జమ చేసుకుంటుంది. ఈ చట్టం అమలుతో బకాయిదారులపై ఒత్తిడి పెంచి, వసూళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జగిత్యాల జిల్లాలో తీవ్రమైన పరిస్థితి. ప్రస్తుతం జగిత్యాల జిల్లాలో ఈ సమస్య తీవ్రంగా ఉన్నట్లు గణంకాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లావ్యాప్తంగా సుమారు 60 వేల మందికి పైగా డ్వాక్రా సభ్యులు ఉండగా, వారికి ప్రభుత్వం ఇప్పటివరకు 475 కోట్ల రుణాలను ప్రభుత్వం అందించింది. చాలామంది మహిళలు తమ వ్యాపారాల కోసం 30 వేల నుండి మూడు లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. జిల్లాలో వసులు కావలసిన 101 కోట్ల గాను కేవలం 78 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయని అధికారులు చెబుతున్నారు. దాదాపు 23 కోట్ల మొండి బకాయిలుగా పేర్కొనడంతో ప్రభుత్వం ఈ కఠిన చర్యలకు ఆదేశాలు జారీ చేసింది. ఒక్కరు కట్టకపోయినా అందరికీ చిక్కులే. ఈ చట్టంలో అత్యంత కీలకమైన అంశం ఒకటి ఉంది. మనం తీసుకున్న సభ్యురాలు పేరుమీద ఎలాంటి ఆస్తులు లేకపోతే, ఆ అప్పును తీర్చే బాధ్యత సంఘంలోని మిగిలిన సభ్యులపై పడుతుందని ఈ చట్టం చెబుతోంది. అంటే ఒకరు చేసిన పొరపాటుకు సంఘంలోని అందరూ బాధ్యత వహించాల్సి వస్తుంది. అవసరమైతే ఇతర సభ్యుల ఆస్త్రం కూడా జప్తు చేసేందుకు ఈ చట్టం వీళ్ళు కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో సంఘంలోని మహిళలు పరస్పర సహకారంతో సకాలంలో రుణాలు చెల్లించేలా చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే సర్ఫ్, మెప్మా అధికారులు గ్రామాలలో పర్యటించి, బకాయిల చెల్లింపు పై సంగం సభ్యులకు అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ స్పందన ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరించనున్నట్లు డిఆర్డిఏ అధికారులు స్పష్టం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ల నుండి అనుమతులు రావడంతో త్వరలోనే జప్తు ప్రక్రియ ప్రారంభం కానునట్లు సమాచారం....

# బెల్లంపల్లి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవ జీపు ప్రచారజాత

**బెల్లంపల్లి జనవరి 04(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి అధ్యక్షతన భగత్ సింగ్ విగ్రహానికి కామ్రేడ్ రామడుగు లక్ష్మణ్ మేకల దాసు పూలమాలలు వేసి నివాళు లర్పించినారు.స్వర్గీయ కామ్రేడ్ గుండా మల్లేష్ విగ్రహానికి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్,కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకటస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం కలవేనా శంకర్ మాట్లాడుతూ.. 2014 ప్రతి కుటుంబానికి 15లక్షల ఇస్తామని రైతు ఆదాయం రెట్టింపు చేస్తామని ధరలు తగ్గిస్తామని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రజాకర్షిత నినాదాలతో అధికారంలోకి వచ్చి స్వలాభాలకోసమై మైనింగ్ మాఫియా కోసమై అడవులను తెగ నరుకుతూ ప్రభుత్వ రంగ సంస్థలను బ్యాంకులు, టెలికాం,గనులను చివరకు రక్షణ రంగా పరిశ్రమలను సైతం ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతూ దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడిదారులకు కట్టు బానిసలుగా మార్చే చట్టాలు తెచ్చినారన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం యొక్క పేరును మార్చుతూ జి రాంజీ ఉపాధి హామీ పథకం గా పేరు మార్చి,దేశ స్వాతంత్రోద్యమంలో ముఖ్య భూమిక పోషించినటువంటి మహాత్మా గాంధీని అవమానపరుస్తూ స్వాతంత్రోద్యమంలో ఎటువంటి పాత్ర పోషించినటువంటి బిజెపి ఈరోజు దేశభక్తి కోసం మాట్లాడటం సోషనీయంగా ఉందని అయనన్నారు. మిట్టపల్లి వెంకట స్వామి మాట్లాడుతూ.. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తికై




నిజాంను గద్దె దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాల విముక్తి పది లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదన్నారు. ఆనాటి సాయుధ పోరాటమే తనకే ఉద్యమాలకు నెలవయ్యింది అనేకమంది వీరులకు జన్మనిచ్చింది ఆస్ఫూర్తితోనే నేటికీ తెలంగాణ అంటే పోరాటగడ్డగా బాసిల్లుతున్నదని వీరోచిత పోరాటాలు చేసింది సిపిఐ ఫలితంగా పాలకులు భూసంస్కరణ చట్టం గరీబి హటావో బ్యాంకుల జాతీకరణ లాంటి అనేక సంస్కరణలను చేయాల్సి వచ్చిందని వారన్నారు.వారిరువురూ మాట్లాడుతూ.. మూడవ తారీకు తాండూరు నుండి ప్రారంభమైన జాతకు జిల్లా పార్టీ కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, బెల్లంపల్లి నియోజకవర్గ కార్యదర్శి దాగం మల్లేష్ నాయకత్వం వహిస్తూ ఆదివారం బెల్లంపల్లి పట్టణంలో జాతను నిర్వహిస్తూ 9వ తారీకు లోపు జిల్లా వ్యాప్తంగా జాతాను నిర్వహించి పదో తారీకు రోజున రామకృష్ణాపూర్ లో సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతూ జనవరి 18న సిపిఐ శత జయంతి ఉత్సవాల బహిరంగ సభ ఖమ్మంలో జరుగుతుందని అశేష ప్రజానీకం కమ్యూనిస్టు కార్యకర్తలు ఉద్యమ పార్టీల సానుభూతిపరులు కార్మికులు కర్షకులు సంఘటిత అసంగటిత కార్మికులు అందరూ పాల్గొని భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లంపూర్ణిమ జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య, జాతీయ సమితి సభ్యులు అక్కపెల్లి బాపు,తాండూరు మండల కార్యదర్శి కొండు బానేష్,పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్,జిల్లా సమితి సభ్యులు గుండ చంద్ర మాణిక్యం,డిఆర్ శ్రీధర్,కొంకుల రాజేష్,రత్నం రాజం బొల్లం సోని,బియ్యాల ఉపేందర్, మంతెన రమేష్,పార్టీ నాయకులు కంబాల చందు,బండారి శంకర్,రత్నం ఐలయ్య,బొంకురి రామచందర్, ఇనుముల రాయమల్లు గుండా శంకర్,పాతకుల సౌజన్య, నస్పూరి తిరుమలేష్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# వెనిజులాపై యుద్ధోన్మాద అమెరికా దురహంకారాన్ని వ్యతిరేకించండి




దేశ అధ్యక్షులు, ఆయన సతీమణి ని అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గం...

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిరసన...

**ఆలేరు జనవరి 4. (అఖండభూమి న్యూస్):** వెనిజులాపై ప్రపంచ యుద్ధోన్మాది అమెరికా బాంబుల వర్షం కురిపించి, ఆ దేశ అధ్యక్షులు నికోలాస్ మధురో, ఆయన సతీమణి సిలియా ఫ్లోరస్ ను అక్రమంగా అరెస్టు చేసి, అమెరికా దేశ రాజధాని న్యూయార్కు తీసుకెళ్లి, బంధించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్ అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయం సమీపంలో గల రైల్వే గేట్ దగ్గర వెనిజులా పై అమెరికా సామ్రాజ్యవాదం చేసిన దాడులను వెనిజులా దేశ అధ్యక్షున్ని, అతని సతీమణిని బంధించి, న్యూయార్క్ కు తీసుకుపోవడాన్ని వ్యతిరేకిస్తూ నల్లజండలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా దేశ సమీపంలోని చిన్న దేశాలపై ఆ దేశం కక్ష సాధింపు చర్యలకు పాల్పడడంలో భాగమే ఈ దాడులు అని అన్నారు. ఒక దేశం పై మరో దేశం పెత్తనం చేయడం ఆ దేశ సర్వభౌమాధికారాన్ని హరించి వేయడమేనని చెప్పారు. ప్రపంచంలోనే అనేక దేశాలలో యుద్ధం జరుగుతున్న సమయంలో తాను మధ్యవర్తిగా వ్యవహరిస్తున్నారని గొప్పలు చెబుతున్న ఆ దేశ అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ వెనిజులపై చేసిన దాడిని కప్పిపుచ్చుకునేందుకు అక్రమ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అమెరికా దుఃహంకారానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ కనీస మార్పు రాకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే వెనుజులపై చేసిన దాడికి బహిరంగ క్షమాపణ చెప్పి, దేశ అధ్యక్షులు నికోలస్ మధురో, ఆయన సతీమణి చెలియా ఫ్లోరెస్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో వెనకబడిన దేశం వెనుజులా నే కాకుండా మొత్తం మూడో ప్రపంచ దేశాలపై జరిగిన దాడిగా ఈ దాడిని అభివర్ణించారు. ప్రపంచ శాంతికి, ప్రజల ఐక్యతకు అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ ప్రధాన కారకుడుగా ఎజెండా మీదికి వచ్చాడని ఆరోపించారు. అమెరికా దుశ్చర్యలను, దురాగతాలను, ఒక దేశ సర్వభౌమాధికారాం లో జోక్యం చేసుకోవాలని ప్రపంచ దేశ ప్రజలు అసహ్యించుకుంటున్నారని చెప్పారు. డోనాల్డ్ ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, మామిడాల బాల మల్లేష్, మాలోత్ మోతిలాల్, బర్మ బాబు, చింతకింది సత్యనారాయణ, సుంచు రాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీతానగరం టిడిపి నేతలు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహం నందు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండల సభ్యులు జ్యోతుల నెహ్రూకు పలువురు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జగ్గంపేట మండలం సీతానగరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ(నగరం బుజ్జి) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి ఒకటో తేదీ వైకుంఠ ఏకాదశి సందర్భంగా మా ప్రియతమ నేత జ్యోతుల నెహ్రూ తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శన సేవలో ఉన్నారని అనంతరం విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకుని స్వగృహానికి ఆదివారం చేరుకోవడంతో మా అభిమాన నాయకుడిని మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరి సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, గుడపాటి సత్యనారాయణ ( పెద్ద), పిండి రెడ్డమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్రిపాక శివకేశవ ఆలయంలో నెల రోజులపాటు ధనుర్మాస పూజలు

పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా జగ్గంపేట జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శివ కేశవుల ధనుర్మాసం సందర్భంగా డిసెంబర్ 16వ తేదీ నుండి జనవరి 13 భోగి పండగ వేద పండితులు కామేశ్వర శర్మ, నాగేశ్వర శర్మ, దత్తు శర్మ ఆధ్వర్యంలో శ్రీవారికి ధనుర్మాస పూజలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా, యాగశాలలో శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారికి పూజలు, నారాయణ యాగం, గ్రామోత్సవం తదితర సేవలు సేవలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఆదివారం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ధనుర్మాస పూజల్లో పాల్గొన్నారు. వేద పండితులు, ఆగమ శాస్త్ర నిపుణులు, పూజారులు శ్రీవారికి పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ధనుర్మాసం అంటే శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతికరమైన మాసం. సూర్యుడు ధనస్సు రాశిలోకి ప్రవేశించినప్పుడు ధనుర్మాసం ప్రారంభమవుతుంది. ఈ ఏడాది ధనుర్మాసం డిసెంబర్ 16, 2025 నుంచి జనవరి 14, 2026 వరకు ఉంటుంది అని ఈ నెల రోజులు ఇర్రిపాక శివ కేశవుల క్షేత్రంలో ప్రత్యేక పూజలు నారాయణ యాగం నిర్వహిస్తున్నామని అన్నారు. ధనుర్మాసం ఎంతో విశిష్టత కలిగిందనిఈ మాసంలో శ్రీమహావిష్ణువును మధుసూదనుడు పేరుతో పూజిస్తారు.ధనుర్మాసంలో తిరుప్పావై పారాయణం, గోదా కళ్యాణం, తులసి పూజలు చేస్తారు. ఈ మాసంలో విష్ణు ఆలయాల్లో విశేష పూజలు జరుగుతాయిధనుర్మాసంలో చేసే పూజలు, వ్రతాలు సకల శుభాలను కలుగజేస్తాయని భక్తుల నమ్మకం. అని జ్యోతుల నెహ్రూ అన్నారు. ఆయన వెంట జ్యోతుల వీరభద్రరావు, మండపాక అప్పన్న దొర, అడపా నానాజీ, సుర్ల అప్పారావు, రఘురామరాజు, పెద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

## జి.మాడుగులలో తారుమారు సంత ఏర్పాట్లు ప్రారంభం



**జి.మాడుగుల, జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగులలో ఈ నెల 6, 13వ తేదీల్లో రెండు మంగళవారాలు నిర్వహించనున్న తారుమారు సంతకు సంబంధించిన ఏర్పాట్లను మాజీ మంత్రి మత్స్యరాస మణికుమారి, స్థానిక సర్పంచ్ రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు విజయకుమారి, సంత నిర్వహకుడు ఎం. నాగరాజు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగకు ముందు జి.మాడుగులలో తారుమారు సంత నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సంతకు పరిసర గ్రామాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి కూడా వ్యాపారులు, కొనుగోలుదారులు పెద్ద సంఖ్యలో హాజరవుతుంటారు. ఈ నేపథ్యంలో వ్యాపారులకు సరైన స్థలాల కేటాయింపు, తాగునీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, రవాణా సౌకర్యాలు, భద్రత వంటి అంశాలపై నిర్వాహకులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రైతులు, చిన్న వ్యాపారులకు ఇది ఆదాయ వనరుగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. సంతను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజల సహకారం అవసరమని కోరారు. సంతలో ఎటువంటి ట్రాపిక్ కు ఇబ్బందులు లేకుండా ట్రాపిక్ ను మళ్లిస్తున్నట్లు తెలిపారు. చింతపల్లి నుంచి వచ్చే వాహనాలు నుర్మతి రహదారి, క్రషర్ మీదుగా ఈదుల బయలు జంక్షన్ నుండి పాడేరు ప్రధాన మార్గానికి చేరుకోవాలని, పాడేరు నుంచి చింతపల్లి వైపు వెళ్లే వాహనాలు ఈదులు బైలు నుంచి సింగర్భ మీదుగా తాసిల్దార్ కూడలి చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణమూర్తి రాజు, లక్ష్మపతిరాజు, బాబురావు, జగదీష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. తుగ్గలి ఎస్సై నరేష్.



**తుగ్గలి జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. తుగ్గలి ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు మండల కేంద్రమైన తుగ్గలి లో ఎంపీడీవో ఆఫీస్ సర్కిల్ నందు ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని, ట్రిపుల్ రైడింగ్, వితౌట్ హెల్మెట్, సీట్ బెల్ట్, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మీపై కుటుంబం ఆధారపడి ఉందని, నిర్లక్ష్యంగా ఉండొద్దన్నారు. తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనదారులకు ఎస్ఐ హెచ్చరించారు. వీరి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.


## వాహన రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలి : ఎస్సై సాయిరాం పడాల్.



**జి.మాడుగుల, జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** వాహనదారులు రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలనీ సాయిరాం పడాల్ తెలిపారు . జి.మాడుగులలో ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సాయిరాం పడాల్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ బుక్, ఇన్సూరెన్స్, పీయూసీ సర్టిఫికెట్ వంటి రికార్డులు తమ వద్ద కలిగి ఉండాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, ఓవర్‌లోడింగ్ వంటి ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని ఎస్సై స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాధవ్ సమక్షంలో బీజేపి పార్టీలో చేరిన నీరుకొండ





**ఏలేశ్వరం జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీరుకొండ సత్యనారయణ, వారి సతీమణి ప్రస్తుత ఏలేశ్వరం మండల జడ్పీటీసీ నీరుకొండ రామకుమారి, బిజెపి పార్టిలో చేరారు.. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి వి యన్ మాధవ్, విజయవాడ పార్టి కార్యలయం వద్ద కాకినాడ జిల్లా బిజేపి పార్టి అద్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సమక్షంలో వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా బిజేపి పార్టిలోకి ఆహ్వానించారు. ఇటీవలే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన నీరుకొండ సత్యనారాయణ, ప్రస్తుత ఏలేశ్వరం మండల జడ్పిటిసి నీరుకొండ రామకుమారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పరిపాలన దక్షతకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరామని తెలిపారు.ఈ కార్యక్రమంలోబిజేపి నాయకులు కుండల సాయి కుమార్, గట్టిం వెంకట రమణ,కొల్లా శ్రీనివాస్, అలమండ మధు, బాలాజీ శంకర్ సింగ్ , ఏడుకొండ మురళి మనోహర్ కేలంగి వీరబాబు, కె విజయ థామస్,లు పాల్గొన్నారు

అఖండ భూమి

సోమవారం 05- 01 - 2026

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొంగిడి....





**ఆలేరు జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామానికి చెందిన కదారి సోములు కుమార్తె, కుమారుని నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం ఆదివారం నాడు ఆలేరు పట్టణ కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి దంపతులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని పెద్ద తండా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డా. భూక్య మోతిలాల్ నాయక్ మరణించిన విషయం తెలుసుకున్న ఆమె హుటాహుటిన మోతిలాల్ నాయక్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంత్ నగర్ చెందిన కేలేపు వెంకటేష్ దశాధినకర్మ కార్యక్రమంలో పాల్గొని, వెంకటేష్ చింతపడానికి చిత్రపటానికి పూలమాలలువేసి నివాళు లర్పించారు. యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మాజీ కౌన్సిలర్ ఆవుల సాయి యాదవ్, తుర్కపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సింగిరెడ్డి నరసింహ రెడ్డి, మాజీ ఎంపిపి బోరెడ్డి రామ్ రెడ్డి, నాయకులు భాస్కర్ నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు హరి నాయక్, నాయకులు సోమ్లి నాయక్, బిచ్చ నాయక్, చంద్య నాయక్, రాములు నాయక్, నాచారం గ్రామ సర్పంచ్ కొండం ఉపేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, నాయకులు ఇప్ప శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు....

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సర్పంచ్



**ఆలేరు జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని శ్రీనివాసపురం గ్రామానికి చెందిన చౌడబోయిన మల్లేష్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ వడ్ల శోభన్ బాబు ఆదివార నాడు మల్లేష్ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మనోధైర్యం కల్పించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం ఇస్తారు, వార్డు సభ్యులు చౌడబోయిన కనకయ్య, అంజయ్య, లావణ్య రవి, నాయకులు చౌడబోయిన సురేష్, నరేష్, సుధాకర్, మైసయ్య, కనకయ్య, ఎల్లయ్య, పరుశరాములు, గణేష్, రమేష్, నరసయ్య, అంజయ్య, ఉమాపతి, ఇండ్ల నరేష్, మృతుని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక, కర్షక హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించాలి

సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ పిలుపు...








**ఆలేరు జనవరి 4.(అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారథ్యం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు సన్నద్ధం కావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చెక్క రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గోలనుకొండ గ్రామంలో కార్మిక, కర్షక, ప్రజలతో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన లేబర్ కోడ్లు, నూతన సాగు చట్టాలపై ఆయన మాట్లాడుతూ ఈ చట్టాలు అమలు అయితే కార్మిక, కర్షకుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక, కర్షక, ప్రజా హక్కుల కోసం గ్రామ సమన్వయ కమిటీలు ప్రజలను చైతన్యవంతం చేసి, బోరుబాట పట్టించాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్ గా భువనగిరి ఉపేంద్ర, కో కన్వీనర్ గా రొయ్యల కల్పన, సభ్యులుగా చిట్యాల సుధాకర్, మద్దెబోయిన ఉప్పలయ్య, మారి పెల్లి కుమార్, భీమగాని సిద్ధులు, క్యాసగల్ల లక్ష్మ నరసయ్య, కట్కూరి నాగయ్య, అక్కనపల్లి మురళి చారి, సంగి ఉపేంద్ర, చాడ రేణుక, తాండ్ర సుగుణ, బైరపాక అశోక్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్, మండల కన్వీనర్ సంగి రాజు, తదితరులు పాల్గొన్నారు...

## వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలను అందజేసిన అంజయ్య స్వామి...



**యాదగిరిగుట్ట జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని కాచారం గ్రామ సమీపంలోని కైలాసపురం ఆలయ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ముద్రించిన ఆహ్వాన పత్రికలను ఆలయ అర్చక స్వాములు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆదివారం నాడు పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాచారం పరిధిలోని కైలాసపురం ఆలయ 29వ వార్షికోత్సవం, అన్నపూర్ణ అన్న సత్రం 30 వార్షికోత్సవ కార్యక్రమం ఫిబ్రవరి 1న నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గౌరీ రేణుక వాసవి బసవలింగేశ్వర స్వామి కైలాసపురం కాచారం దైవ సన్నిధి శ్రీశ్రీశ్రీ లక్ష్మనారాయణ స్వామి ఆశీస్సులతో ఈ కార్యక్రమం ఉదయం ప్రారంభించినట్లు తెలిపారు. ఫిబ్రవరి 1 ఉదయం 8 గంటలకు గణపతి పూజతో కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని అన్నారు. స్వస్తి పుణ్య వాహచనం, అఖండ దీపారాధన, రుత్విక్ మరణం, రక్షబంధనం, మండల ఆరాధన, రుద్ర నమక చమకములతో పంచామృతాభిషేకం, రుద్ర యజ్ఞం నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం ఆదిపంతుల శివపార్వతుల కళ్యాణం, శ్రీశ్రీ రేణుక జమదగ్ని కళ్యాణం, శ్రీశ్రీ వాసవి కన్యకా పరహేశ్వరి అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, నివేదన, నీరాజనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద మినిమమ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.....


## మనోజ్ జన్మదిన సందర్భంగా దుప్పట్లు పంపిణీ



**యాదగిరిగుట్ట జనవరి 4. (అఖండభూమి న్యూస్):** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య సోదరుడు, సైదాపురం మాజీ సర్పంచ్ బీర్ల శంకర్ తనయుడు బీర్ల మనోజ్ జన్మదినం సందర్భంగా ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూరు గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్లా శంకర్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, యాదగిరిగుట్ట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంధారపు భిక్షపతి గౌడ్, నాయకులు మధుకర్, చిన్న కందుకూర్ గ్రామ సర్పంచ్ బొల్లారం లింగస్వామి, ఉప సర్పంచ్ కాటం శ్రీకాంత్, వార్డు సభ్యులు ఎర్ర కవిత, గడ్డం కనకరాజు, నమిలి జైపాల్, ఎర్ర ప్రసాద్, గ్రామ శాఖ అధ్యక్షులు నమిలి రామచందర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు చంద సాయిబాబా, మాజీ వార్డు సభ్యులు శ్రీనివాస్, ఎర్ర క్రాంతి, మచ్చేందర్, కాంగ్రెస్ నాయకులు ఎర్ర జహంగీర్, సంజీవ, స్వామి, సాగర్, కృష్ణ, రాజు, శేఖర్, మల్లేష్, భాస్కర్, కిష్టయ్య, చంద్రమౌళి, కిష్టయ్య, స్వామి, తదితరులు పాల్గొన్నారు...

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న బిక్షమయ్య





**ఆలేరు జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలంలోని కంచల్ తండా సర్పంచ్ రమేష్ నాయక్, సోలిపేట గ్రామ ఉపసర్పంచ్ చీరల రాజేష్, మాజీ సర్పంచ్ నవీన్ లు ఆదివారం నాడు హైదరాబాదులోని ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు ఆయన శాలువాలు కప్పి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుండాల మండలంలోని బురుజుబావి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెట్లపల్లి రామయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఆయన రామయ్య నివాసానికి వెళ్లి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తుర్కపల్లి మండలంలోని దయ్యాల బండ గ్రామ సర్పంచ్ సుదాకర్ నాయక్ ను శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. అనంతరం భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశం ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందడి రామకృష్ణారెడ్డి, ఎండి ఖలీల్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అనుభవాల పాఠంవృద్ధాప్యం కవి,లెక్చరర్ ఉమాశేషారావు వైద్య





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** మనిషి జన్మ చాలా చిత్రమైన ది. శిశువు జన్మించినపుడు అందరికీ ఆనందాలు వెదజల్లు తాడు. అదేవిధంగా చనిపోయి నప్పుడు అందరికీ కన్నీళ్ళు మిగిల్చి అనంతవాయువుల్లో కలిసిపోతాడు.శరీరం మాత్రం తన ఆకృతిని కోల్పోయి కాలి పోవడమో, భూగర్భంలో కలిసి పోవడమో జరుగుతుంది. ఇది సృష్టి ధర్మం. మనందరికీ తెలి సిననగ్నసత్యం.ఉపనిషత్తులలో కూడా మానవ జీవితాన్ని ఆసక్తికరంగా వర్ణించారు. బా ల్యాన్ని ఉదయంతోను,మధ్యా హ్నం యవ్వనంతోను,సాయం కాలాన్ని వృద్ధాప్యంతోను,రాత్రి ని మరణంతోను వర్ణించారు. బాల్యం ఎంత ఆనందంగా గడుస్తుందో, అంతే బాధాకరం గా వృద్ధాప్యం నడుస్తుంది. ఈ వృద్ధాప్యం అనేది మనిషి జన్మలో అతి ముఖ్యమైంది. ఆరు పదుల జీవితం కొందరికి వెలుగులు, మరికొందరికి చీక టి వెలుగులు పంచి పెడు తుం ది.60సంవత్సరాలవయస్సువరకు మనిషి జన్మ ఓ విధంగా నడిస్తే ఆపై వచ్చే దశనే వృద్ధా ప్యం అంటారు. హాయి హాయి గా గడిచే జీవితంలోఅనూహ్య మార్పులు చోటుచేసుకొంటూ వచ్చి చివరికి మనిషిని మ్రగ్గిన పండులా మార్చి రాలిపో యే లా చేస్తుంది వృద్ధాప్యం.అ న్ని కష్టాలు 60 నుండే ఆరంభం అవుతాయి. ఆరోగ్య, మానసి క,సాంఘికసమస్యలుప్రతిమని షిలోనూ తలెత్తుతాయి.ఆర్థి క పరిస్థితులు చాలా గొప్పగా వున్నా ఈ సమస్యలు మాత్రం అందరిలో వస్తాయి. ఎంతో అందంగాకాపాడుకొంటూవచ్చిన మానవ దేహం రిపేరుకొచ్చే స్తుంది. శరీరంలోని ఒక్కో అంగం నిస్సత్తువ అవుతూ వస్తుంది. కొందరికి ముందుగా పంటి సమస్యలు, కంటి సమ స్యలు తలెత్తుతాయి. ఇవన్నీ కొందరిలో 60 సం.లనుండి ఆరంభం అయితే, మరికొంద రికి 65 సం.లో ప్రారంభమవు తాయి. కొందరు వేగంగావెళ్లిపో తారు. ఇంకొందరు కాస్త నెమ్మ దిగా నడుస్తూ వెళ్లిపోతారు. అందరూ చేరే గమ్యం ఒక్కటే! కర్మసిద్ధాంతాలతోమిగిలినవారు సరిపుచ్చుకుంటారు. ఇది జీవనతరంగం. అన్నేళ్ళ ఆనం దాలన్నీ ఆవిరైపోయి శేషజీవి తం విషాదంతో ముగుస్తుంది. భగవంతుడు ఒక్కసారిగా మనిషికి వృద్ధాప్యంలో కష్టాల్ని ఆరంభిస్తాడు. ఎన్నో ఎన్నెన్నో సమస్యలు ఒకదానికొకటి తోడై బాధిస్తాయి. ఆలోచనలు పెరుగుతాయి. కానీ క్రమంగా ఆలోచించేశక్తి సన్నగిల్లుతుంది. ఎంత గింజుకున్నా కొన్ని గుర్తు కురావు. మనకు కావాల్సిన వ్యక్తుల్నే మనం గుర్తించలేము. ఒక్కోసారి ఆత్మీయుల పేర్లను కూడా మరచిపోతాం. మందు బిళ్ళలు వేసుకొన్నా అవి మన కు పూర్వశక్తినితీసుకురాలేవు. కొందరికైతే శరీరంలో శక్తి పూర్తిగా నశిస్తుంది. నడుం నొప్పులు, కీళ్ళనొప్పులు ఇంకా ఇంకా ఎన్నెన్నో.. బాధలుఅపరి మితం. ఒక్కోసారి అసహనం, కోపంకూడావృద్ధాప్యాన్నివెక్కిరిస్తాయి. చక్కెర వ్యాధిగ్రస్థుల బాధలైతే మరీ వర్ణనాతీతం. ఈదశలో కొందరికి సరైన ఆదరణ కన్పించదు. వాళ్ళ జీవితం మరీ దుర్భరం. ఒంటరి బ్రతుకు. సాంఘికంగా, ఆర్థికం గా మానసికంగా అన్నీసమస్య లే. భార్యలు కోల్పోయిన భర్తలు, భర్తల్ని కోల్పోయిన భార్యల పరిస్థితి మరింత విచారకరం.కొందరు వృద్ధాప్యం లో బాగా డిప్రెషన్‌కు గురవు తారు. ఒక్కోసారి వాళ్ళు ఏం చేస్తున్నారో వారికే తెలియదు. అందరిపైపెత్తనంచెలాయించాలని చూస్తారు. పిల్లల్ని తమ అదుపు ఆజ్ఞలో ఉంచాలను కొంటారు. అన్ని విషయాల్లో తాము చెప్పిందే శాసనం కావాలనుకొంటారు. కొంతమం ది వృద్ధాప్యంలో మంచానబడి కదలలేని స్థితిలో అచేతనంగా దుర్భరజీవితాన్నిగడుపుతుంటారు. అలాంటివారిని చూసి రెండు కన్నీటిబొట్లు విడవడం తప్పఏంచేయలేం.చాలామంది వృద్ధులు తమ ఇంటికే పరిమితమై జీవిస్తుంటారు. వీళ్లలో ఆత్మన్యూనతా భావన ఎక్కువగా ఉంటుంది. ఎవరి తోనూకలవాలనుకోరు.ముఖ్యంగా తమకన్నా చిన్న వయసున్న వారితో. కొందరిలో మతిమరుపు ఎక్కువకావడం చాలా అనర్థాలకు కారణవౌ తాయి. రాను రాను చెవుడు కూడా తోడుకావడం మరింత బాధాకరం అన్పిస్తుంది. ఆ వయస్సులో కూడా కొందరిలో ఏదో చేయాలన్న తపన. కానీ ఏమీ చేయలేని నిస్సహాయత. కొంతమంది పిల్లలు వృద్ధుల్ని నిర్లక్ష్యంగా చూస్తారు. మానవ సంబంధాలకన్నా ఆర్థిక సంబం ధాలే ప్రాధాన్యత సంతరించు కొన్న ఈ జన జీవనంలో వృద్ధు ల్ని తమకు భారంగా కూడా భావిస్తారు. ఇలాంటివారికి సమాజంలోని కొందరైనా చేయూతనివ్వాలి.వృద్ధుల్ని పిల్లల్లా చూసుకోవాలి. ఆఖరి దశలో వీరిలో పిల్లల ప్రవర్తనే ఎక్కువ చోటుచేసుకుంటుంది. తమని కూడా చిన్నపిల్లల్లా చూసుకోవాలనుకుంటారు. వాళ్ళ చిన్న చిన్న కోర్కెలు తీర్చాలి. క్రమం తప్పక చికిత్సలు అందజేయాలి.వీలైనన్ని సీనియర్ సిటిజన్స్ క్లబ్‌లు, వృద్ధాశ్రమాలు ప్రభు త్వమే నెలకొల్పాలి. ముఖ్యం గా వీరికి అన్ని మందులు ఉచితంగా అందజేయాలి. విధిగా ప్రతి ఆసుపత్రిలో వృద్ధులకు ప్రత్యేక విభాగాన్ని నెలకొల్పి సబ్సిడీపై చికిత్స జరిపించాలి.మానసికంగా కూడా వీళ్ళకు మనోధైర్యాన్ని నింపాలి. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు ఇప్పటికే ఆ దిశగా కొన్ని సదుపాయాలను కల్పించాయి. టాక్స్ బెనిఫిట్స్, డిపాజిట్లకు అదనపు వడ్డీ తోపాటు విమాన, రైలు, బస్సు ప్రయాణ ఛార్జీల్లో రాయితీ లి స్తున్నాయి. బ్యాంకుల్లో కొత్తగా 65 సం.లు దాటిన వృద్ధులకు ప్రత్యేక సహాయం ఏర్పాట్లు చేశారు.వృద్ధులు కూడా జీవిత సత్యాన్ని గ్రహించి ఉన్నం తకాలం హాయిగా, ఆనందంగా ఎలాంటి దురాలోచనలు చేయ కుండా బ్రతకడం నేర్చుకోవాలి. జననం తథ్యమని.. మరణం తప్పదని గుర్తెరగాలి. తొలి జీవితాన్ని కడవరకూ కోరు కోవడం అత్యాశే. అందరికీ ఆదర్శంగా బ్రతకాలి. కనీసం ఇపుడైనా వయస్సులో అహం కారంతో ఎవరినైనా బాధించి ఉంటే గుర్తు తెచ్చుకుని వీలైతే వారికి క్షమాపణలు చెప్పడం లేదా పశ్చాత్తాపం చెందడం లాంటివి కూడా చేస్తే మంచిది. దైవచింతన కూడా కొంతవరకు వీరికి మనశ్శాంతిని అందిస్తుం ది. ఇంట్లోనే హాయిగా ఆత్మ విశ్వాసంతో, ఆనందంతో జీవించండి.. ప్రతి ఒక్కరూ కాబోయే వృద్ధులే! అనుభ వాల పాఠం వృద్ధాప్యం.

# లూయిస్ బ్రైయిలీ 217 వ జయంతి వేడుకలు

**భద్రాచలం, జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** అంధత్వాన్ని ఆయుధంగా మలచి అంధుల జీవితాలలో వెలుగులు నింపిన సాధకుడు,లూయా బ్రెయిలీ జయంతి,ఎం.ఎస్.పి పార్టీ ఆవిర్భావ దినోత్సవం కేక్ కటింగ్... విహెచ్పిఎస్ బ్లైండ్ డిజిబులిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మిట్టపల్లి నరేంద్ర.స్థానిక సుభాష్ నగర్ కాలనీ నందు మహాజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి,మహాజన మహిళా సమైక్య ఎంఎంఎస్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీహెచ్పీఎస్ బ్లైండ్ డిజిబిలిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి మిట్టపల్లి నరేంద్ర, హెచ్ఆర్పి జిల్లా ప్రధాన కార్యదర్శి ,వికలాంగుల నాయకులు కిష్ట శ్రీనివాస్ రావు,మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత,ఎం ఎస్ పి జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్ లు మాట్లాడుతూ. సమాజం చేత వంచనకు, అవమానాలకు,చీత్కారాలకు గురై అంధత్వాన్ని దూషించుకుంటు మాబ్రతుకింతేననే నిరాశా నిస్పృహల్లో జీవించేవారు కృంగిపోకుండా,వారిలో ఆత్మస్థైర్యాన్ని,ధైర్యాన్ని నింపి అందత్వం చూసే మనిషికే కానీ మనకు లేదని,మనం ఎందులో తక్కువ కాదని,మనం తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని చేసి నిరూపించిన గొప్ప వ్యక్తి లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి సందర్భంగా కేక్ కటింగ్ చేయడం సంతోషకరమని అన్నారు.అంధుడై ఉండి కూడా తాను చదువుకొని, ఆ అందులకే లిపిని కనుకొని,తను చదువుకున్న విద్యాలయానికే ప్రొఫెసర్ గా నియమితులవ్వడం, ప్రపంచ దేశాలకే తను నేడు స్ఫూర్తిగా నిలవడం గొప్ప విషయం అని గుర్తు చేశారు.అదే విధంగా లూయిస్ బ్రయిలీ ని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక,ఆర్థిక, రాజకీయ ఫలాలు అందక చీకట్లో బతుకుతున్న అణగారిన,పీడిత వర్గాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు మహాజన నేత పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సామాజిక న్యాయమే ఏజెండాగా భారత రాజ్యాంగ ప్రవేశిక అమలునే మేనిఫెస్టోగా మహాజన సోషలిస్టు పార్టీ ని ఏర్పాటు చేయడం జరిగిందని,మహాజనులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనార్టీ,అగ్రకుల




ప్రజలను ఏకం చేసి ప్రతి గ్రామంలో మహాజన సోషలిస్టు పార్టీని నిర్మాణం చేసి,సమాజ అభ్యున్నతి కోసం కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు బొడ్డు సత్యనారాయణ,మేకల వెంకట్, గద్దల ప్రవీణ్,హెచ్చు వంశీ, మోహిత్,ఎంఎంఎస్ జిల్లా అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క,బొడ్డు రమాదేవి,కొప్పుల నాగమణి, అలవాల రేవతి తదితరులు పాల్గొన్నారు.


# అక్రమాలకు, బెదిరింపులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి




బిజెపి నాయకులు ప్రవీణ్ డిమాండ్....



| Sl. No. | Description of the Property | Registration Date Execution Date Presentation Date | Nature of Deed Market Value Consideration Value | Name of Parties Executant (EX) & Claimants (CL) | Vol/Pg No. CD No. Doct No./Year [Schedule No.] SRO |
|---|---|---|---|---|---|
| 4/775 | VILL/COL: GUNDLA PALLE/OLD GUNDLAPALLY, SRI RAM NAGAR W-B: 0-3 SURVEY: 24/1 PLOT: 3/B EXTENT: 250SQ.Yds Boundaries: [N]: 20' WIDE ROAD [S] PLOT OF G VADLAKONDA PRASANNA [E]: HOUSE NO 3-13/2 OF VENKAT REDDY [W]: 20' WIDE ROAD Link Doct: 161/1984 Book-1 of SRO 2310 | (R) 03-09-2025 (E) 03-09-2025 (P) 03-09-2025 | 0101 Sale Deed Mkt.Value:Rs. 525000 Cons.Value:Rs. 525000 | 1.(CL)BABBURU POSHETTI 2.(EX)VALLAMDAS (KOPPU) SWAMY @ SWAMYNADAM | 0/0 12498/2025 [1] of SRO YADAGIRIGUTTA(2310) |



| | | | | | |
|---|---|---|---|---|---|
| 766/775 | VILL/COL: GUNDAL PALLY W-B: 0-0 SURVEY: , 24/1, EXTENT: , 250.000 Y, Boundaries: [N]: ROAD [S] VENDORS PT [E]: VENDORS PT [W]: ROAD | (R) 06-02-1984 (E) 03-02-1984 (P) 03-02-1984 | 5A SALE Mkt.Value:Rs. 2500 | 1.(E)GAULIKAR NARSOJI 2.(C)KOPPU SWAMI NADHAM | 12/413 161/1984 [@] of SRO YADAGIRIGUTTA(2310) |

**యాదగిరిగుట్ట జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో మాజీ కౌన్సిలర్ భర్త, మరి కొంతమంది చేస్తున్న అక్రమాలు, బెదిరింపులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాసిల్దార్ కార్యాలయం ఎదురు గల్లీలో సర్వేనెంబర్ 24/1 లో 1984లో కొప్పు స్వామినాథన్ అనే వ్యక్తి 20050 గజాల ఖాళీ స్థలాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. ఆ వ్యక్తి మరణించిన నాటినుండి ప్లాట్ దగ్గరికి కుటుంబ సభ్యులు ఎవరూ రాలేదని చెప్పారు. ఇదే అదునుగా భావించి ఒక మాజీ మున్సిపల్ కౌన్సిలర్ భర్త, మరికొందరు బినామీ పేరుతో వల్లందాస్ స్వామి అనే వ్యక్తిని బినామీగా తీసుకువచ్చి అలియాస్ పేరు పెట్టి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. ఇలాంటి సీసీ కాపీ, లింక్ డాక్యుమెంట్ లేకుండా సబ్ రిజిస్ట్రర్ నిబంధనాలకు విరుద్ధంగా అక్రమంగా ప్లాట్ ను రిజిస్ట్రేషన్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కొప్పు స్వామినాథన్ తండ్రి పేరు శంకరయ్య బాగా వల్లందా స్వామి గౌడ్ తండ్రి పేరు సత్తయ్య పాత లింకు డాక్యుమెంట్లను ధ్వంసం చేసి ఈ దారుణానికి వడిగట్టారని మండిపడ్డారు. సామాన్యుడు రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్తే రిజిస్టర్ ఎన్నో కొరివిలు పెట్టి, ఇబ్బందులకు గురిచేస్తారు కానీ ఇంతటి ఘాతుకానికి ఎలా పాల్పడ్డారని నిలదీశారు. అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన సబ్ రిజిస్ట్రర్, బినామీ డాక్యుమెంట్లు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్లాటు విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల వరకు పలుకుతుందని చెప్పారు. అధికార పార్టీని అడ్డుపెట్టుకొని అక్రమంగా డబ్బు సంపాదించి, ఎన్నికలలో విచ్చలవిడిగా ఖర్చు పెట్టేందుకు ఈ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ దారుణానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మందోజు నరేష్, కార్యదర్శులు ఆలేటి కర్ణ, సురేష్, సీనియర్ నాయకులు సుదుగురాజిరెడ్డి, విజయ్, వంగ శ్రీకాంత్, దొమ్మాట నరేష్, అజయ్, శ్రీకాంత్, ప్రశాంత్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు....

# ఉపాధి హామీ పేరును మార్చడం పెద్ద కుట్రే

ఉపాధి హామీ పథకానికి జి రాంజీ అని పేరు పెట్టడంలో దేశభక్తి తప్ప, కూలీల భవిష్యత్తు లేదు...

యధావిధిగా ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి....

ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల డిమాండ్...




**ఆలేరు జనవరి 4. (అఖండభూమి న్యూస్):** కేంద్రంలోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వానికి సారధ్యం వహిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి జి రాంజీ అని పేరు పెట్టడం పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి ఆరోపించారు. ఆదివారం నాడు ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని రైల్వే గేట్ సమీపంలో గల ఏఐకేఎంఎస్ కార్యాలయంలో రైతులు, కార్మికులతో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జి రాంజీ అనే పేరు పెట్టడం మూలంగా కూలీలకు ఎలాంటి ఉపాధి దక్కకపోగా, భక్తి భావనలతో భజనలు చేయడమే తప్ప కడుపుకు కూడా దొరకదని ఆరోపించారు. ఇప్పటివరకు కేంద్రం ఉపాధి హామీ పథకానికి 90% నిధులను విడుదల చేస్తూ ఉండేదని గుర్తు చేశారు. ఆ భారం నుండి కేంద్ర ప్రభుత్వం తప్పించుకొని రాష్ట్రాలకు 40% భారం వేయడం అంటేనే ఉపాధి హామీ పథకాన్ని క్రమక్రమంగా రద్దు చేయడంలో భాగంగానే ఈ కుక్కలకు పాల్పడుతున్నారని ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వ వైఖరి పై విరుచుకుపడ్డారు. జనవరి 5న రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించి, నూతనంగా తీసుకొచ్చిన జి రాంజీ ఉపాధి హామీ పథకాన్ని అధికారులు గ్రామాలకు వస్తున్నారని చెప్పారు. ఆ సభలలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన జిరాంజీ పేరును నిర్బంధంగా తిరస్కరించాలని ఈ సందర్భంగా ఆయన కూలీలకు పిలుపునిచ్చారు. రాష్ట్రాలకు వేసే 40 శాతం భారాన్ని బేశరత్తుగా ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పాత పేరుతోనే ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించి, కూలీలకు రెండు వందల రోజుల ఉపాధి అవకాశాలు కల్పించి, రోజుకు కనీస వేతనం 600 రూపాయలు చెల్లించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని తిప్పి కొట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, డివిజన్ కార్యదర్శి ఇత్తిరి సహదేవ్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఆర్ సీత, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, జిల్లా నాయకులు మామిడాల బాల మల్లేష్, మాలోత్ మోతిలాల్, బర్మ బాబు, చింతకింది సత్యనారాయణ, సుంచు రాములు, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

సోమవారం 05- 01 - 2026

# మునుగోడు నియోజకవర్గం లో ఏ ఇంట్లో కూడా కంటి సమస్యతో బాధపడే వాళ్ళు ఉండొద్దు...!

ఎవరు అధైర్య పడొద్దు కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా

కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా

మునుగోడు లో 11 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు నియోజకవర్గ ప్రతినిధి కురుపాటి గణేష్






**మునుగోడు జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి..జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నిర్విరామంగా నియోజకవర్గంలో కొనసాగుతోంది...మొదటి విడత రెండో విడత ఉచిత కంటి వైద్య శిబిరాలను మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించగా, మూడవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మున్సిపాలిటీలో నాలుగవ కంటి వైద్య శిబిరం నాంపల్లి మండల కేంద్రంలో ఐదవ కంటి వైద్య శిబిరం మర్రిగూడ మండల కేంద్రంలో ఆరవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో, ఏడవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గట్టుపల్ మండల కేంద్రంలో, ఎనిమిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నారాయణపూర్ మండల కేంద్రంలో, తొమ్మిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీలో, పదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం లో నిర్వహించారు...ఈ 10 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 7506 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1490 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించారు..ఈరోజు 11 విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మునుగోడు నియోజకవర్గ కేంద్రాల్లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు...ఐదు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు... అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు..కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు..ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తోంది... ఈ 11 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సక్సెస్ఫుల్గా నిర్వహించడానికి స్థానిక నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించారు..

# సిపిఐ ఆధ్వర్యంలో జిట్ట వర్ధంతి....



**రాజపేట జనవరి 4. (అఖండభూమి న్యూస్):** పేదల కోసం భూ పోరాటాలు చేసి, పేదలకు భూములు పంచిన ఆదర్శమూర్తులుగా కమ్యూనిస్టు నాయకులు ప్రజలలో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని బేగంపేట గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో అమరవీరులు జిట్టా రామచంద్రారెడ్డి 32వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కిట్ట రామచంద్రారెడ్డి స్మారక స్థూపానికి పూలమాలలు వేసి, బాలులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలో భూ పోరాటాలు నిర్వహించి, వందల ఎకరాల భూములను పేదలకు పంచిన గొప్ప పోరాట నాయకులు రామచంద్రారెడ్డి అని కొనియాడారు. గ్రామంలో రైతు సంఘాలను ఏర్పాటు చేసి, రైతుల సమస్యలను పరిష్కరించే వారని గుర్తు చేశారు. కూలి సంఘాలను నిర్మించి, కూలీలకు కూలి రేట్లు పెంచిన గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు. రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద భూ సమస్యలు పరిష్కరించారని గుర్తు చేశారు. ఏ పంచాయతీ ఉన్న గ్రామంలోనే పరిష్కరించి, ప్రజల మనిషిగా, కమ్యూనిస్టు నాయకుడిగా పేద సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పరితపించేవారని అన్నారు. గ్రామ రక్షణ కమిటీలో కీలక పాత్ర పోషించి, నైజాం నవాబులను ముప్పు తిప్పలు పెట్టారని గుర్తు చేశారు. జిట్టా రామచంద్ర రెడ్డి ఆశయ సాధన కోసం నేటి యువత పోరాటాల వైపు దృష్టిసాదించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మూల పోచయ్య, ఒగ్గు కరుణాకర్, మూల హరినాథ్, బహుపతి వెంకటయ్య, నాగారం బిక్షపతి, కిష్టయ్య, రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# తాటికాయ అంత అక్షరాలతో ఆసుపత్రిని ప్రారంభించినప్పుడు ఎక్కడ పోయింది నీ ప్రోటోకాల్

నువ్వు చేస్తే సంసారం మేం చేస్తే వ్యభిచారమా

వైపాలెం నియోజవర్గ ఇన్చార్జి ఎరిక్షన్ బాబు




**యర్రగొండపాలెం జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ గత మీ వైసీపీ ప్రభుత్వంలో ఏ ప్రోటోకాల్ ఉందని ఇక్కడ మంత్రిగా పని చేసిన సురేష్ ను కాదని ప్రభుత్వ కార్యక్రమాలలో ఎలా పాల్గొన్నారని,ఏ అధికారం ఉందని పోలీసులను ని వెంట తిప్పుకున్నవాని ప్రశ్నించారు.ఏ హెూదాతో ప్రభుత్వ ఏరియా వైద్యశాల ప్రారంభంలో శిలాఫలకంపై ని పేరు వేయించుకున్నవని ప్రశ్నించారు.జిల్లా సర్వసభ్య సమావేశంలో ప్రోటోకాల్ గురించి అధికారులను బెదిరిస్తూ,బ్లాక్ మెయిల్ చేస్తూ నంగానచి మాటలు మాట్లాడుతున్నావంటూ ఎమ్మెల్యే తాటిపర్తిపై ఒక రేంజిలో మండిపడ్డారు.నాకు ప్రోటోకాల్ ఇవ్వటం లేదని కోర్టులకు వెళ్తానంటూ మాట్లాడుతున్నావు.నీకు దమ్ము,ధైర్యం ఉంటే నీకు దిక్కున్న చోట చెప్పుకో అంటూ విమర్శించారు.గతంలో మీ ప్రభుత్వంలో చేసిందే మేము మా ప్రభుత్వంలో చేస్తున్నాం.రాజకీయాలలో మాట్లాడం తెలుసుకో చంద్రశేఖర్ అంటూ హితవు పలికారు.మీ వైసీపీ ప్రభుత్వం అధికారాన్ని ఒక రాజకీయ ఆదాయ వనరుగా మార్చుకున్నారని విమర్శించారు.కానీ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అమలు చేసి నిరూపించమని అన్నారు.యూట్యూబ్ ఛానల్ ముందు కూర్చొని రీల్స్ చేసుకునే ఎమ్మెల్యే కు అభివృద్ధి ఎలా తెలుస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,సంక్షమ కార్యక్రమాలు మీకు కనపడడం లేదా,లేకుంటే మీ వైసీపీ నాయకుల కళ్ళు దొబ్బేయా అంటూ వ్యంగ్యంగా మాట్లాడారు.రాజకీయలలో విలువలతో మాట్లాడటం నేర్చుకోవాలని నోటికి వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునే ప్రసక్తేలేదని హెచ్చరించారు.గ్రామాల్లో నీరు తొలకుండానే తొలినట్లు దొంగ బిల్లులు పెట్టుకుంటే ఎలా నిధులు మంజూరు చేస్తారంటూ ఆరోపించారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక అర్థం లేని మాటలు మాట్లాడు కాలం వెళ్లబుచ్చుతున్నారే తప్ప వైసీపీ నేతలు చేసేది ఏమి లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు చేకూరి సుబ్బారావు,టిడిపి మండల కన్వీనర్ చిట్యాల వెంగళ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాద మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండ



**యర్రగొండపాలెం జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** బిలిత్రిపురాంతకం మండలం కొత్త అన్నసముద్రం గ్రామంలో డిసెంబర్ 1వ తేదీన విద్యుత్ షాక్కు గురై పచ్చిగొర్ల విజయ్, వీర్నాపాటి దేవయ్య మృతి చెందారు. వీరి కుటుంబాలను ఆదుకోవాలని టీడీపీ ఇంఛార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు రాష్ట్ర విద్యుత్ శాఖా గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో వారి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున రెండు కుటుంబాలకు 10 లక్షల మంజూరైన పరిహారాన్ని చెక్కు రూపంలో బాధిత కుటుంబాలకు అందించిన యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ స్వామి అమ్మవార్లపల్లకీ ఉత్సవం



**శ్రీశైలం జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** లోకకల్యాణంకోసం దేవస్థానం శ్రీ స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహిస్తుంది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా సర్కారి సేవగా జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయ

## గ్రనైట్ గుంతలో పడి రెండు ఎద్దుల మృతి

కళ్లముందే ఆస్తి కోల్పోయిన రైతు రంగస్వామి....



**నందికొట్కూరు జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా మిడుతూరు మండలం పీరు సాహెబ్పేట గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. నీరు తాగించేందుకు తీసుకెళ్లిన ఎద్దుల బండి ప్రమాదవశాత్తు గ్రానైట్ గుంతలో పడిపోవడంతో రెండు ఎద్దులు మృతి చెందాయి. ఈ ఘటనను కళ్లముందే చూసిన రైతు రంగస్వామి తీవ్రంగా విలపించగా, గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. ఎద్దుల బండిపై రైతు రంగస్వామి కుమారుడు ఉండటంతో అతడిని కాపాడే ప్రయత్నంలో ఎద్దులు గుంతలోని నీటిలో మునిగి ఊపిరాడక మృతి చెందినట్లు తెలుస్తోంది. కుటుంబానికి ప్రధాన ఆధారమైన దాదాపు లక్ష యాభై వేల రూపాయల విలువైన రెండు ఎద్దులు మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషాద ఘటనపై ప్రభుత్వం స్పందించి బాధిత రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.

## గ్రామాలను పరిశుభ్ర వాతావరణంగా ఉంచడమే గ్రామ సభ లక్ష్యం

**(రౌతులపూడి జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో తేదీ:05- సోమవారము ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగునున్నట్లు రౌతులపూడి ఎంపీడీవో శివరామకృష్ణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు .ఈ గ్రామ సభలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్ల వెంట ఉన్న చెత్తకుప్పలు మురికి కాలువలు పరిశుభ్రం చేసి గ్రామాలను పరిశుభ్ర వాతావరణంలో ఉంచడమే ఈ గ్రామసభల నిర్వహణ ముఖ్య ఉద్దేశము అదే విధంగా ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్ గా పేరు మార్చి చట్టం చేసినది , ఉపాధి పని దినాలను వంద రోజుల నుండి 125 రోజులకు పెంచడం, పేరు మార్చిన చట్టం విషయమై వేతన దారులకు ,ప్రజలకు, నాయకులకు అవగాహన కల్పించడం జరుగును...కావున అందరు సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు , వేతనదారులు, గ్రామ స్థాయి అధికారులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్లు ,ఆశ వర్కర్లు హాజరు కావలసినదిగా తెలియజేశారు

## మున్సిపల్ కార్యాలయానికి నిధులు ఇవ్వండి

-సీఎం రేవంత్ రెడ్డికి -ఎమ్మెల్యే పైడి వినతి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జనవరి: 04 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, పట్టణంలో ఉన్న మున్సిపల్ కార్యాలయం సరిపోవడం లేదని, నూతన మున్సిపల్ కార్యాలయం నిర్మాణానికి ఐదు కోట్ల రూపాయలను మంజూరు చేయాలని కోరుతూ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి అతి త్వరలో మున్సిపల్ కార్యాలయం భూమి పూజ కార్యక్రమం, ఇతర అభివృద్ధి కార్యక్రమాల కోసం ఆర్మూర్ నియోజకవర్గానికి విచ్చేస్తున్నట్లు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలో పలు సమస్యల పై సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పైడి కృతజ్ఞతలు తెలిపారు.

## శబరిమలకు బయలుదేరిన అయ్యప్ప మాలదారులు.



**ఆలేరు జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అయ్యప్ప మాలదారులు ఆదివారం నాడు ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలుదేరారు. ఈ సందర్భంగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. బయలుదేరిన వారిలో కంబాల హరీష్ స్వామి, బాల్దే కృష్ణ, బొంతపల్లి శ్రీనివాస్, ఆలేటి శ్రీకాంత్, పాశికంటి మహేష్, గోపాల సంజయ్, పురుమాక్ చంద్రమౌళి స్వామిలు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు దూడల యాదగిరి, బాల్దే రాములు, చంద్రశేఖర్, బోడ సతీష్, నంద గంగేష్, జూల శ్రీధర్, జింకల భరత్, నామాల వెంకటేష్, పూల బాబు, పల్లె శివ, అయ్యప్ప భక్తులు, తదితరులు పాల్గొన్నారు....

## బస్వాపురం ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలి

ముఖ్యమంత్రిని కోరిన ఎమ్మెల్యేలు....



**ఆలేరు జనవరి 4.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని బసవపురం ప్రాజెక్టుకు నీళ్లు నింపాలని కోరుతూ ఆదివారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య నాయకత్వంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల విరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బసవపురం ప్రాజెక్టుకు నీళ్లు అందితే లక్షల ఎకరాలకు సాగునీటి అవకాశం ఉందని అన్నారు, ఈ ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లా శ్యామలమయంగా మారే దిశగా భారీ ప్రయోజనం కలుగుతుందని చెప్పారు, ప్రజల ఆకాంక్షల సాధనకు ఇది మరొక పెద్ద అడుగని ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి వివరించారు. సానుకూలంగా స్పందించిన ఆయన సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరలోనే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.....

## మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు నోముల నర్సిరెడ్డి మృతి - తీరని లోటు



**వలిగొండ ప్రతినిధి కల్లెంబాల కృష్ణ జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న నోముల నర్సిరెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని ఏదులగూడెం గ్రామనికి చెందిన నోముల నర్సిరెడ్డి ఆదివారం రోజున తెల్లవారుజామున నలుగున్నారా గంటలకు అనారోగ్యంతో మృతి చెందరు. ఉద్యమం సమయంలో ప్రతి కార్యక్రమంలోచురుకుగా పాల్గొన్నారు. ఆయన మృతితో వీరి కుటుంబ సభ్యులు,వీరి బంధుమిత్రులు, తెలంగాణ ఉద్యమకారులలో విషాదం నెలకొంది...

## గ్రామాలను పరిశుభ్ర వాతావరణంగా ఉంచడమే గ్రామ సభ లక్ష్యం



**పుల్లల చెరువు జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో తేదీ:05- సోమవారము ప్రత్యేక గ్రామసభలు నిర్వహించడం జరుగునున్నట్లు పుల్లల చెరువు ఎంపీడీవో ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు .ఈ గ్రామ సభలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో రోడ్ల వెంట ఉన్న చెత్తకుప్పలు మురికి కాలువలు పరిశుభ్రం చేసి గ్రామాలను పరిశుభ్ర వాతావరణంలో ఉంచడమే ఈ గ్రామసభల నిర్వహణ ముఖ్య ఉద్దేశము అదే విధంగా ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ - గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్ గా పేరు మార్చి చట్టం చేసినది , ఉపాధి పని దినాలను వంద రోజుల నుండి 125 రోజులకు పెంచడం, పేరు మార్చిన చట్టం విషయమై వేతన దారులకు ,ప్రజలకు, నాయకులకు అవగాహన కల్పించడం జరుగును...కావున అందరు సర్పంచ్ లు,ప్రజాప్రతినిధులు , వేతనదారులు, గ్రామ స్థాయి అధికారులు, డ్వాక్రా సంఘాల సభ్యులు, అంగన్వాడి టీచర్లు ,ఆశ వర్కర్లు హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది. ఎంపీడీవో పుల్లలచెఱువు.

## మృతిచెందిన తోటి కళాకారిణిని కుటుంబ సభ్యులను పరామర్శించిన కళాకారులు.




**ఆలమూరు, జనవరి 4(అఖండ భూమి న్యూస్):**తోటి కళా కారిణి చిరంజీవి భవ్యశ్రీ ప్రమాదావసత్తు మృతిచెందిన విషయం కళాకారులు అందరికి తెలిసిందే.ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించడానికి మన కళాకారులు తరపున కొంతమంది సభ్యులు వెళ్లడం జరిగిందని దీనిలో భాగంగా గరగలు,బెతల స్వామి,చొప్పెల్ల గోవిందరాజు,రాజమండ్రి చంద్ర శేఖర్, రాజమండ్రి సింహాద్రి, వీరవాసరం మహేష్ వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రగాడా సానుభూతి తెలియజేయడం జరిగింది. త్వరలో జగబోయే కార్యక్రమానికి తమవంతుగా ఎవరైనా సాయం చేయాలను కుంటే ఫోన్ పే నెంబర్ పెడుతున్నామని సాయపడగలరని ఫోన్ పే 9701715121 ఉడుగుల చంద్రశేఖర్ ది ఫోన్ నెంబర్ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ కనకమహాలక్ష్మ ఈవెంట్స్ అధినేత గోవిందరాజు,ఇమ్మిడివరప్పాడు బేతలా స్వామి,రాజమండ్రి చంద్ర శేఖర్,రాజమండ్రి సింహాద్రి,ముక్తేశ్వరం కోటి,నడవపల్లి ప్రసాద్,రాజమండ్రి వాసు,కాకినాడ మస్తాన్,కాకినాడ లోకేష్,అంబాజీపేట దుర్గాప్రసాద్,గోపాలపురం వేణు,వీరవాసరం మహేష్ పాల్గొన్నారు.

## దాడికి గురైన బాధితుడు ముత్తిన రామకృష్ణను పరామర్శించిన అనూష యాదవ్



**శంఖవరం జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** మండలంలో గల కత్తిపూడి గ్రామంలో డిసెంబర్ 31వ తేదీ రాత్రి దాడికి గురైన ముత్తిన రామకృష్ణను బీసీవై పార్టీ నాయకురాలు డాక్టర్ అనూష యాదవ్ ఆదివారం సాయంత్రం పరామర్శించారు. బాధిత కుటుంబానికి చట్టబద్ధంగా రక్షణ కల్పించాలని, అలాగే దోషులను కఠినంగా శిక్షంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఒక మనిషిపై విచక్షణారహితంగా దాడి చేసిన దోషులను రక్షంచే ప్రయత్నాలు జిల్లాలో ఉన్న ప్రముఖ ప్రజా ప్రతినిధులు కేసు నీరుగారిచే పనిలో నిమగ్నం అవ్వడం వలన బాధిత కుటుంబం భయాందోళనకు గురవుతుందని న్యాయం దక్కదేమో! అని ఆందోళనలో ఉన్నారని, వారందరికీ న్యాయం జరిగే వరకు తను అన్ని విధాల అండగా ఉంటానని అనూష యాదవ్ అన్నారు. ఈ విషయం మొత్తాన్ని బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ బాధితుడే స్వయంగా వివరించగా, బాధిత కుటుంబానికి తోడుగా ఉంటానని అవసరమైన సందర్భంలో కత్తిపూడి కొచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి, సీతంపేట గ్రామాలకు సంబంధించిన పలువురు పెద్దలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నూతన సంవత్సర 2026 డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



**యర్రగొండపాలెం జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎంఈఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు బొంత ఏసుదాసు మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నూతన సంవత్సర 2026 డైరీ క్యాలెండర్ ప్రకాశం జిల్లా హుడా చైర్మన్ చైర్మన్ రియాజ్,యర్రగొండపాలెం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ అలుపెరుగని పోరాట నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎంఈఎఫ్ ప్రధాన కార్యదర్శి శేషయ్య, ప్రకాశం జిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి గర్నెపూడి వినయ్ కుమార్ మాదిగ,ఎంఈఎఫ్ వైపాలెం నియోజకవర్గ అధ్యక్షులు మరియదాసు మాదిగ,ఎమ్మార్పీఎస్ వైపాలెం మండల అధ్యక్షుడు బరిగల ఏసుదాసు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగల్ రెడ్డి, టిడిపి నాయకులు శనగా నారాయణరెడ్డి, కందుల నారాయణరెడ్డి, తోట మహేష్ నాయుడు, మంత్రు నాయక్,పాలడుగు వెంకట కోటయ్య, కంచర్ల సత్యనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరు - బాలరేవుల రోడ్డులో ముమ్మరంగా వాహనాల తనిఖీలు.

మంప ఎస్ ఐ శ్రీనివాస్.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** కొయ్యూరు మండలం భూదరాళ్ళ పంచాయితీ శివారు బాలరేవుల రోడ్డు లో వాహనాల తనిఖీలు ముమ్మరంగా నిర్వహించినట్టు మంప ఎస్ ఐ సిధారి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం తమ సిబ్బందితో కొయ్యూరు - బాలరేవుల రోడ్డులో ఆటోలు, ధిచక్ర వాహనాలను తనిఖీ చేశారు. ప్రతి వాహనదారుని వద్ద విధిగా లైసెన్స్, కలిగి ఉండటంతో పాటు హెల్మెట్ తప్పని సరిగా ఉండాలని తెలిపారు. ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలించారాధని సూచించారు. అలాగే కొయ్యూరు వారపు సంత ను సందర్శించి పలు దుకాణాల్లో విక్రయించే వాటిని తనిఖీ చేశారు. ప్రజలకు నకిలీ వస్తువులు విక్రయించారాధన్నారు. వ్యాపారులు విక్రయించే నిత్యవసర సరుకులు, ఇతర గృహొా కరమైన వస్తువులు అధిక రేట్లకు విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వస్తువులు నాణ్యమైన వాటిని విక్రయించాలని, సరైన ధర లకే విక్రయించాలని ఎస్ ఐ శ్రీనివాస్ వ్యాపారులకు ఆదేశించారు. ఎస్ ఐ తనిఖీల్లో ఏపి ఎస్ పి పోలీసులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా ఫిట్ ఇండియా కార్యక్రమం

రౌతులపూడిలో పోలీసులు సైకిల్ ర్యాలీ



**రౌతులపూడి (అఖండభూమి న్యూస్ జనవరి 4):** కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాలతో రౌతులపూడిలో ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఎస్ఐ వెంకటేశ్వరరావు నుంచి సిబ్బంది వరకు అంతా ఉత్సాహంగా పాల్గొన్నారు యువతలో ఆరోగ్యం క్రమశిక్షణపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీ సాగింది దేశమంటే మట్టి కాదని మనుషులేనన్న గురజాడ స్ఫూర్తితో ఫిటినెస్ పై అవగాహన కల్పించినట్లు పోలీసులు తెలిపారు

## ఎమ్మెల్యేను కలిసి నిధులు కోరిన ఉపసర్పంచ్...



**రాజపేట జనవరి 4. (అఖండభూమి న్యూస్):** ది భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని రఘునాధపురం గ్రామ అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని గ్రామ ఉపసర్పంచ్ కనుకుంట్ల కళ్యాణి రాజు, వార్డు సభ్యులు కలకుంట్ల లక్ష్మ శేఖర్, ఉచ్చంతల రాధ స్వామి, కటకం ప్రశాంత్, బల్ల హరీష్, గవ్వల శ్రావణి సిద్దు, వడ్లకొండ మధు, ఎర్ర మల్లేశం, డొంకెన శైలజ భాస్కర్ లు రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, రైతు సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గాడి పల్లి శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బింగి రమేష్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య ను కలిసి గ్రామ అభివృద్ధి కోసం, డబుల్ తారు రోడ్డు కోసం, శివాలయ పునర్నిర్మాణం కోసం, వాటర్ ఫిల్టర్, సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు....

## రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఉద్యమకారులు



**రాజపేట జనవరి 4. (అఖండభూమి న్యూస్):** హైదరాబాద్ అల్వాల్ లోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద ఆదివారం నాడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేటకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారోజు కుమారస్వామి, ఉపాధ్యక్షులు పెంట సత్యనారాయణ, రంగ నరేష్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డు ఏర్పాటు చేసి, ఉద్యమకారులను గుర్తించి, గుర్తింపు కార్డులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ అధ్యక్షరాలు పాతు జ్యోతి రెడ్డి, నాయకులు భత్తుల శంకర్, పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు జోగునూరి సుధాకర్, రాష్ట్ర, జిల్లా, మండల కమిటీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## మాజీ సునీతకు తిరుమల ప్రసాదాన్ని అందజేసిన నరసింహులు



**రాజపేట జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రానికి చెందిన ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ గుర్రం నరసింహులు ఇటీవల తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని, వచ్చిన సందర్భంగా తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి అందజేశారు....

## మృతుల కుటుంబాలకు బియ్యం అందజేసిన బీర్ల ఫౌండేషన్



**రాజపేట జనవరి 4. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలంలోని చల్లూరు గ్రామానికి చెందిన గంగు అండాలు, పల్లెపాటి అండాలు కుటుంబాలను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, సతీమణి, బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమ గాని రూప బాల నరసయ్య, ఉపసర్పంచ్ బొంత సుధాకర్, వార్డు సభ్యులు గంగు రాజిరెడ్డి, సోల్లేటి స్వామి, భీమగాని కవిత బడే రామచంద్రం, యుగేందర్, కోట మల్లేష్, గుజ్జుక ఉపేందర్, నాయకులు గ్యార రాములు, చాడ బంగారి, సట్ట శ్రీకాంత్, మీసా కృష్ణ, పల్లెపాటి ప్రవీణ్, బడే కృష్ణ, ఎర్ర శ్రీకాంత్, కాకరం తిరుపతి, గంగు జలంధర్ రెడ్డి, గుంటి నవీన్, సిహెచ్ భరత్, అనిల్, మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

## ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన హిందూ సమ్మేళనం







**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ సిహెచ్ రాంబాబు జనవరి 04 (అఖండ భూమి న్యూస్):** భారతదేశము యొక్క ఉన్నతిని ప్రపంచానికి చాటగలడంలో రాష్ట్రీయ స్వయంసేవక్ కీలకమైన పాత్ర పోషిస్తుందటంలో ఎలాంటి సందేహము వలదని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గరికపాటి నరసింహారావు తనయుడు గరికపాటి గురజాడ అన్నారు. ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవ సంవత్సరం సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన చెరుకుపల్లి లోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంతో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నపల్లి ఆదిశంకర వ్యాలీ నుండి ర్యాలీగా చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపం వరకు గరికపాటి గురజాడకు భారతీయులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ రేపల్లె కంద కార్యవాహ ఉప్పు సాంబశివరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గురజాడ మాట్లాడుతూ కులాలు అనేవి మనుషులు ఏర్పరచుకున్నవి మాత్రమే గాని అవి ఎక్కడ కూడా సనాతన ధర్మంలో లేవన్నారు. మనుషులు చేసే పనులను బట్టి ,వృత్తులను బట్టి కులస్తులుగా భావించారన్నారు. ప్రపంచంలో ఏ దేశంలో లేని భిన్నత్వంలో ఏకత్వం ఒక భారతదేశంలో మాత్రమే ఉన్నదని ఇది సనాతన ధర్మానికి ప్రతిరూపంగా ప్రపంచంలోని మిగిలిన దేశాలన్నీ గుర్తించాయన్నారు. సనాతన హిందూ ధర్మం కాలము గడిచిన కొద్దీ వైభవం పెరుగుతుందే గాని ఎప్పటికీ తగ్గదన్నారు. మనిషి మనుగడ సనాతన హిందూ ధర్మంతోనే ప్రారంభమైందని ఈ ధర్మం ప్రపంచ మానవాళికి ఆదర్శనీయమని ఇది గుర్తించక కొందరు వారికి తోచిన విధానాలను ఏర్పరచుకున్నారన్నారు. హిందూ ధర్మంలో కుటుంబం, ప్రకృతి ,మానవాళి, మంచి- చెడులు ,తోటి ప్రాణులకు సహాయ సహకారాలు, అహంకార నిర్మూలన, సోదర సమానత ,సమరసత భావాన్ని మానవాళికి శాస్త్రాలు- పురాణాలు, ఆచారాలు - సాంప్రదాయాలు, వ్యవహారాల ద్వారా అధికాలం నుండి అందించిందని దానిని తూచా తప్పక అమలుపరచడం మానవాళి ప్రధాన కర్తవ్యం అన్నారు. దానిని నేటికీ ప్రపంచవ్యాప్తంగా ఆచరిస్తున్నది ఒక్క ఆర్ఎస్ఎస్ మాత్రమేనని గురజాడ అన్నారు. దీనిని భారతీయులుగా మనమందరం ఆచరిస్తూ ప్రపంచానికి దిశా- నిర్దేశం గా మారాలని ఆయన సూచించారు. పదిమందికి ప్రవచనాల ద్వారా తన కర్తవ్యాన్ని బోధించే విధంగా ఇటువంటి అవకాశాలను కల్పించిన భారతీయులందరికీ ఆయన సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రవచనకర్త గరికపాటి గురజాడ దంపతులను,సభకు సహాయ సహకారాలు అందించిన ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ పైనం ఏడుకొండల రెడ్డి, హిందూ చైతన్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి మారుతీ రామ్, ఉప్పు సాంబశివరావు , విశ్వం శెట్టి శ్రీనివాసరావు, పలువురు హిందూ చైతన్య వేదిక సభ్యులను సభకు విచ్చేసిన భారతీయ హిందూ బంధువులు దృశ్యాలు వాళ్ళ పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## బ్రహ్మగుండంలో అన్య మత్తస్థుడి ప్రచారం

- బీఫ్ తిని ఆలయంలోకి ప్రవేశం చేసిన నకిలీ యూట్యూబర్
- ఆలయ సిబ్బంది నీల తీయడంతో అక్కడి నుండి పరార్ అయిన నకిలీ యూట్యూబర్
- ప్రజల సహకారంతోనే ఆలయ అభివృద్ధి : ఆలయ ఈవో
- పుణ్యక్షేత్రమైన బ్రహ్మగుండం ఆలయ ప్రతిష్టను దెబ్బతీస్తున్న నకిలీ యూట్యూబర్
- ఆలయ వసతులు లేవని కొత్త డ్రామాకు తెరలేపిన యూట్యూబర్
- కాళ్ళలకు షూ తొడిగి ఆలయం మొత్తం తిరిగి వీడియోలు చిత్రీకరించిన నకిలీ యూట్యూబర్
- యూట్యూబర్ పై చర్యలు తీసుకునేందుకు సిద్ధమైన
- ఆలయ అధికారులు, సిబ్బందిఆలయ ప్రతిష్టను దెబ్బతీసే ఆలోచన నకిలీ యూట్యూబర్ మానుకోవాలి: వెల్దుర్తి మండల ప్రజలు

**వెల్దుర్తి జనవరి 0 3 (అఖండ భూమి న్యూస్) :** పుణ్యక్షేత్రమైన బ్రహ్మగుండంలో అన్యమత్తస్థుడైన ఒక యూట్యూబర్ ప్రచారం చేసినట్లు ఆలస్యంగా ఆ విషయం వేలుగులోకి వచ్చింది. తన అనుచరులతో కలిసి అన్యమత ప్రచారం చేసిన యూట్యూబర్ పై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.. బ్రహ్మగుండంలోని ఆలయ ప్రాంగణంలో తన అనుచరులతో కలిసి మద్యం సేవించి మాంసం తింటున్నట్లు ప్రజలు చూసి ఆలయ సిబ్బందికి తెలపడంతో ఆ విషయం ఆ యూట్యూబర్ కి చెవిన పడడంతో అక్కడి నుండి పరారయ్యాడు. వెల్దుర్తి పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో వెలసిన కామేశ్వర సహిత బ్రహ్మేశ్వర స్వామి ఆలయం నందు ఒక అన్యమతస్థుడైన యూట్యూబర్ ఆలయంలోకి తన అనుచరులతో ప్రవేశించి అన్యమత ప్రచారం నిర్వహించాడు. దీంతో ఆలయంలోని భక్తులు సిబ్బంది నిలదీయడంతో అక్కడి నుండి పరారయ్యాడు. ఇది జీర్ణించుకోలేక ఆలయ ఈఓ ను బెదిరిస్తూ బ్లాక్మెయిలింగ్ కు పాల్పడ్డాడని సమాచారం. ఆలయ ప్రతిష్టలను, కట్టుబాటులను కాదని ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరిస్తున్నట్లు భక్తులు తెలుపుతున్నారు. ఆలయ ప్రాంగణంలోకి బూట్లతో మాంసం, మద్యం సేవించి ఆలయంలోనికి ప్రవేశించి హిందూ ధర్మ సిద్ధాంతాలను అప్రతిష్ట పాలు చేసేందుకు ఈ పన్నాగం పన్నుతున్నాడని పట్టణ ప్రజలు వాపోతున్నారు. ఆలయం నందు ఎటువంటి అక్రమాలకు తావు లేకున్నా ఆలయ సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసం అని పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నకిలీ యూట్యూబర్ కు హిందువుల ఆలయంలోకి ప్రవేశించి అధికారులను కానీ, ఆలయ సిబ్బందిని గాని ప్రశ్నించే హోదా హక్కు ఆ నకిలీ యూట్యూబర్ కి లేదని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ నకిలీ యూట్యూబర్ ప్రసారాలను సంబంధిత అధికారులు చర్యలు ఏ విధంగా తీసుకుంటారని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అన్య మతస్తులు ఆలయ క్షేత్రం నందు ఎటువంటి అక్రమాల జరగకున్న ఆ నకిలీ యూట్యూబర్ చేసే నకిలీ లీలలు వాస్తవం కాదని మండల ప్రజలు తెలుపుతున్నారు. ప్రజల సహకారంతోనే బ్రహ్మగుండం క్షేత్రంలో అభివృద్ధి జరిగిందని ఆలయ ఈవో తెలిపారు. ఆ విషయం జీర్ణించుకోలేని యూట్యూబర్ వసతులు లేవని వీడియోలు చిత్రీకరించాడు. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆలయంలోని వసతుల గురించి, అభివృద్ధి గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బ్రహ్మగుండంలో వసతులు సరిగా లేవని, ఆలయం అభివృద్ధి జరగలేదని ఆలయ ప్రాంగణంలో కాళ్లకు.. సూ.. ధరించి వీడియోలు తీశాడు.. వసతులు లేవని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి బ్రహ్మగుండం క్షేత్రంలో ఏ భక్తుడు కూడా వసతులు సరిగ్గా లేవని చెప్పలేదు. కానీ ఇతని కంటికి మాత్రం ఆలయ అభివృద్ధి కనిపించడం లేదు. గత పత్తికొండ మాజీ ఎమ్మెల్యే తో కలిసి తిరిగినప్పుడు ఆలయం అభివృద్ధి గురించి ఒక మాట కూడా మాట్లాడలేదు. టిడిపి అధికారంలోకి రావడంతో వాళ్ల పక్కన చేరి ఆలయ వసతులు అభివృద్ధి కనబడడం లేదని కొత్త అవతారం ఎత్తాడు. ఎలాగైనా ఈవోను దారికి తెచ్చుకోవాలని భయభ్రాంతులను గురి చేసినట్లు ప్రజలు వాపోతున్నారు. ఈవో తన మాట వినడం లేదని ఒక హిందూ ఈవోను బదిలీ చేయించేందుకు వెనక నుండి కుట్ర పన్నుతున్నాడని సమాచారం. తనకు అనుకూలమైన నాయకుల ద్వారా నూతన ఈవోను నియమించుకోవాలని చూస్తున్నట్లు యూట్యూబర్ పై మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సహకారంతోనే ఆలయం అభివృద్ధి జరిగిందని ప్రజలందరికీ తెలుసనీ, ఈవో ను ఎలాగైనా మార్చాలని కంకణం కట్టుకున్నాడు. ఈ విషయంపై ఆలయ ఈవో జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తున్నట్లు సమాచారం. రేపు ఈ వార్త ప్రచురించిన తర్వాత ఆ యూట్యూబర్ ఆలయంలోకి ప్రవేశించి అబద్ధపు వార్త అని దొంగ ప్రమాణం చేయడానికి కూడా సిద్ధపడతాడు. లేదా అతని దేవుడి మీద కూడదొంగ ప్రమాణం చేయడానికి కూడా సిద్ధపడతాడు. ఎవరు అతనిని నమ్మకపోతేమళ్లీ ఒక వీడియో తీసి దొంగ నాటకం ఆడి వీడియోని అప్లోడ్ చేస్తాడు. ప్రజలు ఎవరు నమ్మడం లేదని అతనికి తెలిసిపోయింది. నకిలీ యూట్యూబర్ పై జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చేస్తామని ప్రింట్ మీడియాకు తెలిపారు.



## మీ వంట పాత్రలు జిడ్డుగా మారుతున్నాయా? చిటికెలో శుభ్రం చేసే ట్రిక్స్!



దీని కోసం మార్కెట్లో వివిధ రకాల రసాయనాలు, సబ్బులు కూడా అందుబాటులో ఉన్నాయి. కానీ ఇది కూడా మరకలను తొలగించవు. ఇలాంటి జిడ్డు మరకాలను పోగొట్టే సహజమైన పద్ధతుల గురించి తెలుసుకుందాం. సాయనాలు లేకుండా మీ పాన్‌లను శుభ్రం చేసుకోండి..

ఈ రోజుల్లో ప్రతి ఇంట్లో ప్రతిరోజూ వేయించిన ఆహారాన్ని వండుకునే అలవాటు చాలా పెరిగిపోయింది. దీని కారణంగా నూనె మరకలు పాన్ మీద పెరిగిపోతాయి. అటువంటి పరిస్థితిలో పాన్ శుభ్రం చేసేటప్పుడు ప్రజలు దానిని చాలా రుద్దుతారు. మరకలను పోగొట్టేందుకు రకరకాల ప్రయత్నాలు చేస్తారు. కానీ ఎంతటికి తొలగిపోవు. దీని కోసం మార్కెట్లో వివిధ రకాల రసాయనాలు, సబ్బులు కూడా అందుబాటులో ఉన్నాయి. కానీ ఇది కూడా మరకలను తొలగించవు. ఇలాంటి జిడ్డు మరకాలను పోగొట్టే సహజమైన పద్ధతుల గురించి తెలుసుకుందాం.


రసాయనాలు లేకుండా మీ పాన్‌లను శుభ్రం చేసుకోండి: ఈ పాన్‌లను శుభ్రం చేయడానికి బంకమట్టిని ఉపయోగించడం ఒక ప్రభావవంతమైన మార్గం. పాన్‌లను శుభ్రం చేయడానికి బంకమట్టిని తరచుగా ఉపయోగిస్తారు, ఇది సహజంగా పాన్ ఉపరితలం నుండి మురికి, ధూళిని తొలగిస్తుంది. ఈ బంకమట్టిని పాన్ ఉపరితలంపై సులభంగా రుద్దవచ్చు. అలాగే పాన్ పూతకు నష్టం కలిగించదు. మొదట ఈ బంకమట్టిని తేమ చేసి తరువాత పాన్ లేదా కధైపై రుద్దుతారు. ఈ ప్రక్రియ మురికి, నలుపు రెండింటినీ తొలగిస్తుంది.

సరైన బంకమట్టిని వాడండి: బంకమట్టి గురించి ప్రత్యేకత ఏమిటంటే అది పాత్రలను శుభ్రం చేయడమే కాకుండా వాటిని చెడిపోదు. ఈ బంకమట్టి తరచుగా నదీ తీరాలలో లేదా పర్వత ప్రాంతాలలో కనిపిస్తుంది. ఇది సహజ స్క్రబ్‌గా పనిచేస్తుంది. అలాగే పాత్రల ఉపరితలాన్ని దెబ్బతినకుండా శుభ్రపరుస్తుంది.

బంకమట్టిలోని చిన్న కణాలు పాత్రపై పేరుకుపోయిన మురికిని సులభంగా తొలగించి దానికి కొత్త రూపాన్ని ఇస్తాయి. చాలా మంది నీటితో కలిపిన బంకమట్టిని ఉపయోగిస్తారు. ఈ మిశ్రమాన్ని పాత్ర ఉపరితలంపై రుద్దడం ద్వారా నూనె, గ్రీజు సులభంగా తొలగిపోతాయి. నీటిలో బంకమట్టి కరిగిపోవడం ఒక రకమైన సహజ క్రియాశీల స్క్రబ్బర్‌గా పనిచేస్తుంది. పాత్రలు మెరుసేలా చేస్తుంది.

పాత్రలను ఈ విధంగా మెరుస్తూ ఉంచండి: బంకమట్టితో శుభ్రం చేసేటప్పుడు బంకమట్టి చాలా గట్టిగా ఉండకూడదని గుర్తుంచుకోవడం ముఖ్యం. ఎందుకంటే ఇది పాత్ర ఉపరితలాన్ని గరుకుగా చేస్తుంది. అందుకే ఎల్లప్పుడూ మృదువైన, మృదువైన బంకమట్టిని వాడండి. ఈ పద్ధతి ఇనుప పాత్రలకు, ముఖ్యంగా మెరిసే పాత పాత్రలకు అనుకూలంగా ఉంటుంది.

## విజయ్ కోసం శివకార్తికేయన్ అంత వరకు వెళ్లాడా?



ఈ వార్తలపై హీరో శివ కార్తికేయన్ తాజాగా స్పందించాడు. -పరాశక్తి- ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ క్లారిటీ ఇచ్చాడు. ప్రతి హీరో, నిర్మాత, డైరెక్టర్ తమ సినిమాని పొంగల్ రేసులో నిలపాలని, భారీ విజయాన్ని సొంతం చేసుకోవాలని ప్లాన్ చేస్తుంటాడు. సంక్రాంతి సెంటిమెంట్‌ని, ఆ టైమ్‌లో వచ్చే హాలీడేస్‌ని పక్కగా వాడుకుని బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ ఆశపడుతుంటారు. కారణం ఈ సీజన్‌లో వరుస సినిమాలు రిలీజ్ అవుతుంటాయి. దీంతో సినిమాల మధ్య భారీ పోటీ ఏర్పడుతూ ఉంటుంది. కొంత మంది భారీ సినిమాల మధ్య దిగి నలిగిపోవడం ఎందుకని తప్పుకుంటుంటారు. ాశ్రీంశీ =ఝుః - 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు కొంత మంది కంటెంట్‌పై ఉన్న నమ్మకంతో బరిలోకి దిగుతుంటారు. ఈ సంక్రాంతికి భారీ సినిమాలు పోటీపడుతున్నాయి. తెలుగు సినిమాలు -ది రాజాసాబ్-తో పాటు మన శంకర వరప్రసాద్ గారు, భక్త మహాశయులకు విజ్ఞప్తి, నారీ నారీ నడుమ మురారీ, అనగనగా ఒక రాజు-తో పాటు దళపతి విజయ్ నటిస్తున్న చివరి సినిమా -జన నాయకుడు- కూడా బరిలోకి దిగుతోంది. వీటితో పాటు శివకార్తికేయన్, సుధా కొంగర కాంబినేషన్‌లో వస్తున్న -పరాశక్తి- రాబోతోంది. ాశ్రీంశీ =ఝుః - మీా+ మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. ముందు దీన్ని జనవరి 14న రిలీజ్ చేయాలని ప్లాన్ చేశారు. అయితే తమిళ, తెలుగు భాషల్లో విజయ్ సినిమా -జన నాయకుడు- రిలీజ్ అవుతున్న నేపథ్యంలో -పరాశక్తి-కి థియేటర్లు లభించడం ఇబ్బందిగా మారే అవకాశం ఉండటంతో మేకర్స్ రిలీజ్‌ని కాస్త ముందుకు జరిపి జనవరి 10నే విడుదలకు సిద్ధం చేస్తున్నారు. అయితే రిలీజ్ డేట్‌ని పరాశక్తి మేకర్స్ మార్చుకోవడానికి ప్రధాన కారణం విజయ్ అని. తన వల్లే శివ కార్తీకేయన్ తన మూవీ రిలీజ్ డేట్‌ని మార్చేశాడట. ాశ్రీంశీ =ఝుః - ×హీాశ ఎత్తేయడానికి అసలు కారణం ఇదేనా? ఈ వార్తలపై హీరో శివ కార్తికేయన్ తాజాగా స్పందించాడు. -పరాశక్తి- ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడుతూ క్లారిటీ ఇచ్చాడు. ఈ సినిమాను ముందు గత ఏడాది దీపావళికి రిలీజ్ చేయాలని అనుకున్నామని, అదే సమయంలో విజయ్ -జన నాయగన్- రిలీజ్ అవుతుందని తెలియడంతో ఎందుకు క్లాష్ అని రిలీజ్ వాయిదా వేశామన్నారు. అయితే అనూహ్యంగా రెండు సినిమాలు సంక్రాంతికి విడుదలవుతుండటం చూసి నేను నిజంగానే షాక్ అయ్యానన్నాడు. అయితే -జన నాయగన్-తో క్లాష్ కాకుండా ఉండటం కోసం మరేదైనా ఆప్షన్ ఉందా అని ప్రయత్నించాను. ాశ్రీంశీ =ఝుః - పవన్ 'దేఖ్లేంగే సాలా'.. ఇూ్రా రీక్రియేషన్ అదుర్స్.. అయితే ఫైన్షియర్స్ అందుకు అంగీకరించలేదని, అంతే కాకుండా తమిళ నాట అసెంబ్లీ ఎన్నిలు జరగనున్న కారణంగా రిలీజ్ వాయిదా వేయడం కష్టమని తెలియడంతో సంక్రాంతికే ఫిక్స్ అయ్యామన్నాడు. అంతే కాకుండా -జన నాయగన్-తో ఎలాంటి క్లాష్ ఉండకూడదని ఏకంగా విజయ్ మేనేజర్ జగదీష్‌కే ఫోన్ చేశాడట. -రెండు సినిమాల క్లాష్‌తో మీకు సమస్య ఉండకపోవచ్చు కానీ నాకు మాత్రం సమస్యే ఉంటుంది. -జన నాయగన్-ని విజయ్ సార్ చివరి సినిమాగా ప్రచారం చేస్తున్నారు. దయచేసి ఒక్కసారి ఆయన్ని అగడండి- రిలీజ్ డేట్ మార్చుకోండి అని శివ కార్తికేయన్ అడిగాడట.

## సీక్వెల్ గురించి నాగ్ అశ్విన్ ఏం చెబుతాడో?



ప్రభాస్ ప్రస్తుతం వరుసగా భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నారు. ఓవైపు సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్, మరోవైపు హను రాఘవపూడితో ఫౌజి చిత్రీకరణల్లో ఉన్నాడు. ఫౌజి ఈ ఏడాది ఆగస్టులో విడుదలకు రావాల్సి ఉండగా, స్పిరిట్ ఏడాది అంతా నిరంతరాయంగా చిత్రీకరణలో ఉండనుంది. అయితే ప్రభాస్ నటించాల్సిన సీక్వెల్ సినిమాలు కల్కి 2, సలార్ 2 సంగతేంటి? అంటూ అభిమానులు ఎప్పుడూ ప్రశ్నిస్తూనే ఉన్నారు. ఇవి రెండూ ప్రభాస్ కెరీర్ లోని బిగ్గెస్ట్ హిట్ చిత్రాల జాబితాలో చేరాయి. అందుకే సీక్వెల్స్ పైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. ాశ్రీంశీ =ఝుః - విజయ్ కోసం శివకార్తికేయన్ అంత వరకు వెళ్లాడా? ఇలాంటి సమయంలో -కల్కి 2898 ఏడి- సీక్వెల్ ను నాగ్ అశ్విన్ ఈ ఫిబ్రవరిలో ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారని కథనాలొస్తున్నాయి ఓవైపు స్పిరిట్ ని పూర్తి చేస్తూనే, -ఫౌజి- ఫైనల్ చిత్రీకరణలను ముగించి, అటుపై రిలీజ్ కి సిద్ధం చేయాల్సి ఉంటుంది. ఇదే సమయంలో -కల్కి 2898 ఏడి- సీక్వెల్ షూట్ మొదలవుతుందా? అన్నదానిపై ఇంకా నాగ్ అశ్విన్ బృందం అధికారికంగా స్పందించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి ఇంకా కల్కి 2898 ఏడి కాస్టింగ్ గురించి ఎలాంటి వివరాలు వెల్లడి కాలేదు. దీపికా పదుకొణె సీక్వెల్ నుండి వైదొలిగాక కథానాయికగా ఎవరు నటిస్తారు? అన్నదానిపై స్పష్టత లేదు. ాశ్రీంశీ =ఝుః - 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు సీక్వెల్ లో దీపిక పాత్ర దైవిక రక్షకుడైన -కల్కి- తల్లిగా కనిపిస్తుంది. సుమతి లేదా సమ్-80 అనే ముఖ్యమైన పాత్ర సీక్వెల్ కథను నడిపించాల్సి ఉంది. ఇప్పుడు దీపిక స్థానంలోకి ఎవరు వస్తారు? అన్నది తెలియాల్సి ఉంది. మొదటి భాగంలో అశ్వత్థామ గర్భిణిగా ఉన్న దీపికను -ప్రాజెక్ట్ కె- చీకటి ఎజెండా నుండి రక్షించాడు. ఆ తర్వాత ప్రయాణం ఏమిటన్నది సీక్వెల్ లో చూడాల్సి ఉంది. ఇక ఈ చిత్రంలో కమల్ హాసన్ ప్రతినాయకుడి పాత్రలో తన విశ్వరూపాన్ని చూపించేందుకు సిద్ధమవుతున్నారని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. -కల్కి 2898 ఏడి- సీక్వెల్ తో పాటు ప్రభాస్ కెరీర్ లో అత్యంత ముఖ్యమైన మరో సీక్వెల్ గురించిన అప్ డేట్ కూడా రావాల్సి ఉంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందే ఈ సీక్వెల్ కి -సలార్ పార్ట్ 2: శౌర్యాంగ పర్వం- అనే టైటిల్ ని కూడా ఫిక్స్ చేసిన సంగతి తెలిసిందే. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో డ్రాగన్ చిత్రీకరణలో బిజీగా ఉన్నాడు. 1000 కోట్లు ఈసారి పాజిబులే: నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన -కల్కి 2898 ాణ- 2024లో అతిపెద్ద హిట్ చిత్రాలలో ఒకటిగా నిలిచింది. ఈ సినిమా విడుదలై దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు కావస్తున్నా అభిమానుల్లో ఉత్సుకత అలానే ఉంది. రెండవ భాగం కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటి భాగం దాదాపు 800కోట్లు వసూలు చేయగా రెండో భాగం కచ్చితంగా 1000 కోట్లు అంతకుమించి వసూలు చేస్తుందని కూడా అభిమానులు అంచనా వేస్తున్నారు. ఇటీవలి కాలంలో సీక్వెల్ సినిమాలు మినిమం 1000 కోట్లు ఆర్జిస్తున్నాయి. అందువల్ల కల్కి లాంటి క్రేజ్ ఉన్న సీక్వెల్ ఆ స్థాయి వసూళ్లను అందుకోవడం కష్టమేమీ కాదని కూడా అంచనా వేస్తున్నారు. కల్కి 2898 ఏడి సీక్వెల్ గురించి ఏదైనా కొత్త విషయం చెప్పేందుకు నాగ్ అశ్విన్ మీడియా ఎదుటకు వస్తారేమో వేచి చూడాలి.

## ఎట్టకేలకు బుట్టబొమ్మ షురూ చేసింది!



ముంబై బ్యూటీ పూజాహెగ్డే టాలీవుడ్ లో కంబ్యాక్ కోసం ఏడాదిన్నర కాలంగా ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. టాలీవుడ్ అవకాశాల్ని కాదని వెళ్లిన అమ్మడు తిరిగి కోలీవుడ్ కి వచ్చి మళ్లీ తెలుగు ప్రయత్నాలు మొదలు పెట్టినా? ఎవరూ ఛాన్స్ ఇవ్వలేదు. అప్పటి నుంచి తమిళ సినిమాలతోనే కాలం గడుపుతోంది. గత ఏడాది -దేవా-, -రెట్రో-, -కూలీ- సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చినా ఏ సినిమా సక్సెస్ ఇవ్వలేదు. ఈ క్రమంలోనే టాలీవుడ్ ప్రయత్నాలు చేసింది కానీ పలించలేదు. కానీ ఎట్టకేలకు ఓ హీరో, డైరెక్టర్ కరుణించాడు. దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న 41వ చిత్రంలో హీరోయిన్ గా ఎంపికైంది. ాశ్రీంశీ =ఝుః - 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు ఈ సినిమాతో రవి నేలకుదిటి అనే కొత్త కుర్రాడు డైరెక్టర్ గా పరిచయమవుతున్నాడు. ఈ ఛాన్స్ కూడా ఎన్నో ప్రయత్నాల తర్వాత వచ్చింది. అయితే ఛాన్స్ ఇచ్చింది తెలుగు నటుడు కాదు. దుల్కార్ సల్మాన్ మలయాళం హీరో. తెలుగులో ఇప్పుడిప్పుడే ఫేమస్ అవుతున్నాడు. ఈ సినిమా కి పని చేస్తోన్న దర్శకుడు కూడా కొత్త వాడు. ఈ నేపథ్యంలో పూజాహెగ్డేకి ఛాన్స్ వచ్చింది. పూజా హెగ్డే మరో తెలుగు సినిమా చేస్తుందని కూడా పెద్దగా ప్రచారం జరగలేదు. మరి నాలుగేళ్ల తర్వాత నటిస్తోన్న ఈ సినిమా పూజాహెగ్డే కెరీర్ కి ఎంత వరకూ కలిసొస్తుందో చూడాలి. మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. అమ్మడు ఇప్పటికే మహేష్, ప్రభాస్, బన్నీ, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోలతో పని చేసింది. వాళ్లతో మళ్లీ ఛాన్సులు అన్నవి అంత సులభం కాదు. వాళ్లంతా పాన్ ఇండియా సినిమాలు చేస్తున్నారు. దీంతో హీరోయిన్ల ఎంపిక విషయంలో దర్శకులు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న నటినే తీసుకుంటున్నారు. కానీ పూజాహెగ్డే బాలీవుడ్ కెరీర్ కూడా ఏమంత గొప్పగా సాగలేదు. బాలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసినా అవేవి కెరీర్ పరంగా కలిసి రాలేదు. నిజంగా అంత సక్సెస అందుకుంటే తిరిగి సౌత్ సినిమాలకు ఎందుకొస్తుంది? మరి ఇలాంటి ఫేజ్ లో కంబ్యాక్ అవుతోన్న బ్యూటీని కొత్త అవకాశాలతో ఎంత మంది ప్రోత్సహిస్తారో చూడాలి. ాశ్రీంశీ =ఝుః - ×హీాశ ఎత్తేయడానికి అసలు కారణం ఇదేనా? ఈ సంక్రాంతి కానుకగా తమిళ్ లో నటించిన జననాయగన్ తో ప్రేక్షకుల ముందుకొస్తుంది. ఇందులో దళపతి విజయ్ కి ఓడీగా నటించింది. సినిమాపై అంచనాలైతే భారీగా ఉన్నాయి. ఈ సినిమా విజయం సాధిస్తే కోలీవుడ్ లో బిజీ అయ్యే అవకాశాలున్నాయి. తమిళ్ లోనే హారర్ థ్రిల్లర్ -కాంచన 4- లోనూ నటిస్తోంది. ఇందులో అమ్మడు ఎలాంటి పాత్ర పోషిస్తుంది? అన్నది క్లారిటీ రావాలి. అలాగే హై జవానీతో ఇష్క్ హోనా హై అనే చిత్రంలో నటిస్తోంది. ఈ సినిమాలన్నీ బుట్టబొమ్మకు ఎలాంటి కెరీర్ ని నిర్దేశిస్తాయి? అన్నది చూడాలి.




దళపతి విజయ్ నటించిన చివరి మూవీ -జన నాయగన్-. రాజకీయాల్లోకి అరంగేట్రం చేసి సినిమాలకు గుడ్ బై చెప్పడానికి విజయ్ అన్ని రకాలుగా సిద్ధమైన నేపథ్యంలో చేసిన సినిమా ఇది. -ఖాకీ-, నేర్కొండ పార్వై, వలిమై వంటి సినిమాలు అందించి దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న హెచ్. వినోద్ డైరెక్టర్. విజయ్ రాజకీయ అరంభానికి దిగుతున్న తరుణంలో విడుదలవుతున్న ఈ సినిమాపై సహజంగానే అందిరిలోనూ అంచనాలు ఏర్పడ్డాయి. అయితే ట్రైలర్ రిలీజ్‌తో అందరి డౌట్‌లకు ఫుల్ క్లారిటీ వచ్చేసింది. ాశ్రీంశీ =ఝుః - 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు ముందు నుంచి ఇది నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడిల కాంబినేషన్‌లో రూపొందిన -భగవంత్ కేసరి-కి రీమేక్ అని ప్రచారం జరగుతూ వస్తోంది. అయితే దీనిపై దర్శకుడు ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు సరికదా, ఇది పూర్తిగా విజయ్ సినిమా అంటూ గొప్పలు చెప్పాడు. అనిల్ రావిపూడి కూడా తెలిసే ఈ విషయాన్ని దాచి హెచ్. వినోద్ తరహాలోనే స్పందించాడు. ఒక విధంగా ట్రైలర్ రిలీజ్ వరకు హైడెన్సిక్ గేమ్ ఆడారు. అయితే ట్రైలర్‌తో ఇది -భగవంత్ కేసరి- రీమేక్ అని క్లారిటీ వచ్చేసింది. అయితే సగం మాత్రమే దీని నుంచి తీసుకున్నారని స్పష్టమైంది. మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. ప్రస్తుతం రీమేక్ సినిమాలంటే ప్రేక్షకులు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించడం లేదు. ఈ విషయం తెలిసి కూడా మెగాస్టార్ -లూసీఫర్-ని -గాడ్ ఫాదర్-గా రిమేక్ చేయించి చేతులు కాల్చుకున్నారు. -జన నాయగన్- విషయంలోనూ ఇదే మిస్టేక్ జరిగినట్టుగా కనిపిస్తోంది. -భగవంత్ కేసరి- స్టోరీని యదా తదంగా తీసుకున్నా కొంత వరకు బాగుండేదేమో..బాలయ్య క్యారెక్టర్‌ని విజయ్ ఎంత స్టైలిష్‌గా చేశాడా? అని ప్రేక్షకులు, అభిమానులు ఆసక్తిగా చూసేవారేమో?.. కానీ ఈ రీమేక్ విషయంలో అది జరగలేదు. ఎత్తేయడానికి అసలు కారణం ఇదేనా? -భగవంత్ కేసరి- కథని సగం వరకు మాత్రమే తీసుకుని మిగతా సగం కొత్తగా రాసుకున్నారు. దీంతో -జన నాయగన్- సగం వండి వదిలేసిన వంటగా మారే అవకాశం కనిపిస్తోంది. అనిరుధ్ మ్యూజిక్ కానీ, విజయ్ మెరుపులు కానీ, వినోద్ టేకింగ్ గానీ చాలా ప్రెడిక్టెబుల్‌గా ఉంది. ట్రైలర్ చూసిన తరువాత విజయ్ అభిమానులు కూడా అంటున్న మాట దళపతి ఏరి కోరి చివరి సినిమా కోసం ఇలాంటి మిస్టేక్ ఎందుకు చేశాడు? అని. ఓ స్టార్ హీరో సినిమాలకు గుడ్‌బై చెబుతున్న వేళ ప్రేక్షకులు, ఓటీటీ లవర్స్ చూసి అరిగిపోయిన కథని రీమేక్‌గా ఎంచుకోవడం ఏంటని, ఇంత బ్లండర్ మిస్టేక్‌ని విజయ్ ఎందుకు చేశాడో అర్థం కావడం లేదని అభిమానులు వాపోతున్నారట. ాశ్రీంశీ =ఝుః - పవన్ 'దేఖ్లేంగే సాలా'.. ఇూ్రా రీక్రియేషన్ అదుర్స్.. విజయ్ తలుచుకుంటే స్టార్ డైరెక్టర్లు క్యూ కడతారు. కొత్త కొత్త కథలని సిద్ధం చేసి విజయ్‌ని మరింత పవర్‌ఫుల్గా ప్రజెంట్ చేస్తారు. ఆ విషయాన్ని విజయ్ ఎందుకు మర్చిపోయాడు?.. ఎలా ఆ లాజిక్‌ని మిస్సయ్యాడు? అని ట్రైలర్ చూసిన అభిమానులు, సినీ లవర్స్ లబోదిబో మంటున్నారు. ఫేర్‌వెల్ మూవీ మెమరబుల్ గా ఉంటాలని భావిస్తే ఇలాంటి రీమేక్‌ని ఎంచుకుని దళపతి షాక్ ఇచ్చాడని, ఇది అస్సలు ఊహించలేదని, ఈ విషయాన్ని తాము జీర్ణించుకోలేకపోతున్నామని అభిమానులు నెట్టింట ఫీలవుతున్నారట.



## వైబ్ ఉంది బేబీ.. వైబ్ ఉందిలే..!

పాపులర్ హీరోయిన్ మాలవిక మోహనన్ తాజాగా తన ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్ లో ఒక ప్రత్యేకమైన ఫోటోను షేర్ చేసింది. ఆ ఫోటోకు ఆమె “ఽష్ఘ్‌'ఽ్ ష్ట్రవ జఱఎవ” అనే చిన్న క్యాప్షన్ ఇచ్చింది. క్యాప్షన్ కి తగ్గట్టుగానే ఈ ఫోటోతో అందరికీ వైబ్ ఇచ్చింది ఈ హీరోయిన్. సముద్ర తీరంల..వెనుక పాత రాతి కట్టడాలతో నిలబడి ఉన్న మాలవిక ఫోటో చాలా ఎనర్జీతో కనిపిస్తోంది. ఈ ఫోటో బయటకు వచ్చిన కొద్ది సేపటికే సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మాలవిక లుక్, బ్యాక్‌గ్రౌండ్, ఆమె స్టైల్ అన్నీ కలసి ఒక పాజిటివ్ వైబ్‌ను క్రియేట్ చేశాయని.. ఆమె అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. విజయ్ కోసం శివకార్తికేయన్ అంత వరకు వెళ్లాడా? సినిమాల విషయానికి వస్తే.. మాలవిక ప్రస్తుతం తన రాబోయే తెలుగు సినిమా ది రాజా సాబ్ సినిమా ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. ఈ సినిమాలో ఆమె ప్రభాస్ సరసన నటిస్తోంది.



ఈ చిత్రం సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 9న థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. పెద్ద స్టార్‌తో తొలి తెలుగు సినిమా కావడంతో ఈ చిత్రంపై ఎన్నో ఆశలు పెట్టుకుని ఈ హీరోయిన్.. ఈ సినిమా వరకు వచ్చిన తన ప్రయాణం గురించి.. మాలవిక ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. ఒకప్పుడు తాను సాలార్ సినిమాలో నటించే అవకాశం వచ్చిందని.. సినిమా మాస్టర్ విడుదలైన తర్వాత, దర్శకుడు ప్రశాంత్ నీల్ తనను కలవాలని కోరినట్లు ఆమె గుర్తుచేసుకుంది. అందుకోసమే ఆమె ఆమె బెంగళూరుకు వెళ్లిందంట. 4 సార్లు వన్ బిలియన్ క్లబ్‌లో చేరిన ఏకైక దర్శకుడు అక్కడ ప్రశాంత్ నీల్ స్వయంగా ఆమె ఫోటోలు కూడా తీసుకున్నారంట. ఆమె ఇండియన్ లుక్‌లో, వెస్ట్రన్ లుక్‌లో ఎలా కనిపిస్తుందో తెలుసుకోవడానికే ఆ ఫోటోలు తీశారని మాలవిక చెప్పింది. ఇక ఆ మీటింగ్ తో తనకు తప్పకుండా ఆ సినిమా ఆఫర్ వస్తుంది అని అనుకున్నట్లు తెలిపింది. కానీ కొన్ని కారణాల వల్ల ఆ అవకాశం కథకు రాలేద.. అప్పుడు తాను చాలా నిరాశకు గురయ్యానని మాలవిక చెప్పింది. ప్రభాస్‌తో పని చేసే అవకాశం అందరికీ రావని..అలాంటి ఛాన్స్ మిస్ కావడం బాధగా అనిపించిందని ఆమె వెల్లడించింది. ాశ్రీంశీ =ఝుః - మీా+ మూవీ ట్రైలర్.. చిరు స్వాగ్ నెవ్వర్ బిఫోర్.. కొంతకాలం పాటు ఆ విషయం తన మనసులోనే ఉంది పోయిందని..అయితే, కొన్ని నెలల తర్వాత ఆమెకు మరో ఫోన్ కాల్ వచ్చిందని. ఈసారి కూడా ప్రభాస్ సినిమా కోసమే అని తెలియడంతో చాలా సంతోషపడ్డాను అని తెలిపింది. మొదట ఆ ఫోన్ కాల్ వచ్చింది సలార్ సినిమా కోసమే అని అనుకున్నాను అని.. కానీ ఆ ఫోన్ కాల్ వచ్చింది ది రాజా సాబ్ సినిమా కోసమని మళ్లీ తెలిసిందని చెప్పుకొచ్చింది. “అప్పుడే అన్నీ ఒక కారణంతోనే జరుగుతాయని అనిపించింది. తెలుగు సినిమా ఎంట్రీ ప్రభాస్‌తోనే జరగాలని విధి రాసి పెట్టింది,” అంటే చెప్పుకొచ్చింది ఈ హీరోయిన్.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559